www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

# మహానాడు ®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం సెప్టెంబర్ 20, 2026 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




# విశాఖలో పేదలకు పట్టాభిషేకం

## మీరు ఉండే ఇళ్లపై ఇక సర్వహక్కులు మీవే.. : సీఎం చంద్రబాబు నాయుడు

- 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలతో లబ్ధి
- రూ.8,874 కోట్ల విలువైన భూమిపై పేదలకు హక్కులు
- 399 ఎకరాలు క్రమబద్ధీకరించి పట్టాలు పంపిణీ చేసిన సీఎం
- రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేలా చర్యలు
- గత పాలనలో భయం... నేడు కూటమి హయాంలో భరోసా
- విశాఖలో పేదలకు పట్టాల పంపిణీ


### కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు


విశాఖపట్నం: దశాబ్దాలుగా ఇళ్లపై హక్కుల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించింది. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లాలోని 28,445 కుటుంబాలకు ఇళ్ల స్థలాలపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాలు పంపిణీ చేశారు. విశాఖలోని 11 మండలాల్లో 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడంతో పాటు మొత్తం 19,33,853 చదరపు గజాల స్థలాన్ని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమంలో కొందరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా పట్టాలు అందజేశారు.

మిగతా.. 2లో

తప్పటడుగు






# బాబు ఆదేశాలు బేఖాతర్

- మంత్రుల ఫొటోలపై సమాచారశాఖ మళ్లీ అదే తప్పు
- విశాఖ పట్టాల పండగలో రెవిన్యూ మంత్రి అనగాని ఫొటో మాయం
- మళ్లీ చంద్రబాబు, పవన్, లోకేష్ పొటోలతోనే పత్రికలకు ప్రకటనలు
- గతంలో ఇరిగేషన్ మంత్రి రామానాయుడుకు ఇదే అవమానం
- ఇప్పుడు మరో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కీ తప్పని అవమానం
- రామానాయుడుకు అవమానంపై 'మహానాడు' కథనానికి సీఎం చంద్రబాబు స్పందన
- దేరోజు మంత్రికి అవమానంపై మాజీ డీజీ ఏబీవీ వ్యంగ్యాస్త్రాలు
- ప్రొటోకాల్ పాటించాలంటూ సమాచారశాఖ కమిషనర్‌కు అక్షింతలు
- పత్యర్థుల విమర్శలకు అవకాశం ఇవ్వవద్దని ఆగ్రహం
- అయినా విశాఖ సభ ప్రకటనలో కనిపించని రెవిన్యూ మంత్రి అనగాని ఫొటో
- మళ్లీ ఏబీ వెంకటేశ్వరరావు వ్యంగ్యాస్త్రాలు
- పాలనపై పట్టు తప్పుతున్నంట్లుందని వ్యాఖ్య
- సీఎం ఆదేశాలు ఏమయ్యాయమని ప్రశ్న
- ఇంతకూ ప్రభుత్వాన్ని నడపిస్తున్నది ఎవరు?
- మంత్రులకు ఆత్మగౌరవం అవసరం లేదా?

పెన్ 'కౌంటర్'



(మార్తి సుబ్రహ్మణ్యం)

రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఎవరు? ముఖ్యమంత్రా? అధికారులా? వీళ్లెవరూ కాకుండా ఇంకేదయినా అదృశ్యశక్తి ఆంధ్రప్రదేశ్‌ను తెరవెనక ఉండి పాలిస్తోందా? గతంలో జరిగిన పొరపాటు మరోసారి జరగవద్దన్న ముఖ్యమంత్రి ఆదేశాలనే బేఖాతారు చేశారంటే.. ఆ అవమానం ఎవరికి? ముఖ్యమంత్రికా? కూటమి ప్రభుత్వానికా? లేక అవమానానికి గురయిన మంత్రిదా? అంటే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకే దిక్కులేకపోతే, ఇక రాజ్యం ఎవరి భోజ్యం? ఆ లెక్కన మంత్రులకు ఆత్మగౌరవం అవసరం లేదా? మరి సీఎంను.. ఆయనతోపాటు మంత్రిని జమిలిగా అవమానించిన అధికారులపై ఈ 'మంచి ప్రభుత్వం' చర్యల కొరడా ఝుళిపిస్తుందా? లేక యధాప్రకారంగా వారి తప్పుల నిర్లక్ష్య పరంపరను ఒగ్గేస్తుందా?.. ఇదీ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్.


ముఖ్యమంత్రి ఆదేశాలంటే శిలాశాసనం. ఆయన ఆదేశిస్తే అమలయి తీరాలంతే. అయినా ఆయన ఆదేశాలు అమలు కావడం లేదంటే లోపం ఎక్కడుంది? ఎవరి దగ్గరుంది? దీనికి కారణం మారిన వ్యవస్థదా? మార్చిన వ్యవస్థలదా?

ఆత్మగౌరవ నినాదంతో దివంగత మహానేత తారకరాముడి మస్తిష్కం నుంచి ఆవిర్భవించిన తెలుగు దేశం పార్టీ-ప్రభుత్వంలో, ఇప్పుడు అదే కరవయిపోతోందా? తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ అధికారులకు కాళ్లొస్తాయన్నది ఈసారి కూడా ఎందుకు నిజమవుతోంది? అసలు ఇప్పుడు ప్రభుత్వాన్ని నడిపిస్తున్న కథానాయకులెవరు? పైనుంచి కింద వరకూ పైకి కనిపించేవారంతా పాత్రధారులయితే, మరి కనిపించని ఆ సూత్రధారులెవరన్న చర్చకు విశాఖ ఘటనతో మళ్లీ తెరపైకొచ్చింది.

పొలిటికల్ గవర్నరెన్స్ మాటల్లో తప్ప, చేతల్లో భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదన్న విమర్శలపై ఆత్మవిమర్శ చేసుకోరా? అసలు

మిగతా.. 2లో

### విశాఖ ఆర్‌కే బీచ్‌లో సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు



- సముద్ర వ్యర్థాలను సేకరించే పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులతో ముఖాముఖి
- సముద్రగర్భంలోని వ్యర్థాలను సేకరించే విధానంపై స్కూబా డైవర్లతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్
- సముద్రంలోని వ్యర్థాల సేకరణతో అదనపు ఆదాయం వస్తోందని సీఎంకు వివరించిన మత్స్యకారులు
- ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ పైలట్ సైట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సాగర తీరాన మురిమిక్చర్ రుచిని ఆస్వాదించిన ముఖ్యమంత్రి
- విశాఖ పర్యటనలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి


6లో

## త్వరలో కరువు మండలాల ప్రకటన

- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు
- సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత
- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ
- రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3లో





## లిక్కర్ స్కాం కరెన్సీ రివర్స్ జర్నీ!

2లో

## కంటికి కనిపించని నిశ్శబ్ద సైనికుడు కిలారు రాజేశ్



2లో



05 గిరిజన ప్రాంతాల్లో పోలీసు నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి




05 రాజధానిలో క్రికెట్ సందడి



04 108 అంబులెన్సులనూ పాముకాటు విరుగుడు మందు




04 ఇది కాంగ్రెస్ చేతకానితనంతో వచ్చిన కరువు



## విద్యార్థులకు మరింత ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫాం

- వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళిక
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్: విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు.

విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు.

వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు


మిగతా.. 9లో

## రేవంత్ పాలనలో ఎస్సీ అధికారులకు నో పోస్టింగ్

- సీఎం కార్యాలయంలో ఒక్క ఎస్సీ అధికారి లేడు
- కనీసం మీ చుట్టూ ఉన్న 'కలెక్షన్ బ్యాచ్' లో అయినా ఒక్కడైనా ఎస్సీ ఉన్నడా?
- మీ వెంట తిరిగిన ఎస్సీలు ఎంత మంది?
- వాళ్లలో ఎంత మంది మీలాగా రియాల్టర్లు/బిల్డర్లు అయ్యారు?
- మీరు-పొంగులేటిలు కక్షతో సస్పెండ్ చేసిన అధికారుల్లో మెజారిటీ ఎస్సీ ఎస్టీలే
- క్రషర్ అనుమతి ఇవ్వకుంటే మాదిగ ఇంజనీరును జైలుకు పంపారు
- స్పీకర్,డిప్యూటీ సిఎం, ఎస్సీ మంత్రులు, ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి అవమానించారు
- 'ఎక్స్' వేదికగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



9లో



8లో

## దుగరాజపట్నంలో పెద్ద నౌకా నిర్మాణ కేంద్రం

ఆంధ్రప్రదేశ్‌కు అరుదైన అవకాశం



## 22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

- 12 అంశాలలో ఇప్పటికే 2 అంశాలకు జీవో జారీ
- మరికొన్ని అంశాలపై తీపికబురు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు శాసనసభలో చేసిన ప్రకటన మేరకు త్వరలో ప్రజలకు తీపికబురు అందుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

దీనిలో భాగంగా అసెంబ్లీలో ప్రకటించిన 12 అంశాలపై దృష్టి సారించి దశల వారీగా వాటిని నెరవేరుస్తున్నామని ఈ మేరకు కాలనీల సమస్యపై జీవో 118, సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవో 76 ను విడుదల చేశామన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని 44 కాలనీల్లో ఇళ్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ధృవ పత్రాలను సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఈ క్యూర్ ప్రాంతాన్ని

మిగతా.. 9లో



08 తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే



08 త్వరలో మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ప్రారంభం



03 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

## క్సింపింగ్‌కి స్ట్రోక్ కాదు..



(డా.బాత్రీసు -కెపి జ్యోతిష్కులు)

చైనా అసమ్మతి నేత వంజున్గ్ షె ప్రస్తుత అధ్యక్షుడు క్సింపింగ్‌కి బ్రిక్స్ సదస్సులో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందనే వార్తలు ఎక్స్ వేదికగా ప్రచురించిన విషయం అది వైరల్ అయిన సంగతి అందరికీ తెలిసిందే.

అయితే ఆ వార్తలో నిజమెంత-అబద్ధం ఎంత అంటూ ఒకరు నాకు ఫోన్ అడిగిన మీదట.. కెపి వేసి చూసినపుడు కొన్ని విషయాలు తెలిసాయి. వాటిని మీతో పంచుకుంటున్నా.

ప్రశ్న తేదీ 17-9-2026 , సమయం 3-57-59 సెకన్లు ,స్థలం -చెన్నై, హోరరీ సంఖ్యా-1..

హోరరీ షీ జిన్పింగ్ విషయంలో చార్టు లోని గ్రహాల అమరిక ఒక నిజమైన ఆరోగ్య/సంక్షోభ నేపథ్యాన్ని చూపిస్తున్నప్పటికీ, అది బ్రెయిన్ స్ట్రోక్ అనే నిర్దిష్ట వాదనను స్పష్టంగా నిర్ధారించలేదు . అందువల్ల, విశ్వసనీయమైన వైద్య లేదా అధికారిక వర్గాల నుండి నిర్ధారణ లేకుండా ప్రచారంలో ఉన్న వార్తలు నేను నిజమని పరిగణించ రాదు అని ఈ చార్టు చెబుతోంది.

చార్టు అయన అనారోగ్య వార్త నిజమని చెబుతూనే అది స్ట్రోక్ కాదు అని చెబుతోంది.నిర్దిష్టమైన వ్యాధి ఏమిటనేది ఈ ప్రశాం చార్ట్‌లోని గ్రహాలు సూచించడం లేదు కానీ అనారోగ్యం మాత్రం నిజమేనని అవి నిర్ధారిస్తున్నాయి.

చంద్రుడు 8వ ఇంట్లో, శని నక్షత్రంలో ఉన్నాడు. శని 12వ స్థానాన్ని ఆక్రమించి, దానికి అధిపతిగా, 11వ స్థానానికి కూడా అధిపతిగా ఉన్నాడు: ఇది తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరడం, గోప్యతతో పాటుగా అయన ఆరోగ్యం పైన ఒక నివేదిక ధృవీకరించ బడుతుందా అనే విషయాలకు సంబంధించి అడిగిన ప్రశ్న చాలా అనుకూలంగా ఉంటుంది.

లగ్నాధిపతి అయిన కేతువు, కేతువు/సూర్యుని ద్వారా పనిచేస్తూ 5 మరియు 6 స్థానాలతో అనుసంధానమై, జాతకంలో అనారోగ్యాన్ని చూపిస్తున్నాడు..


పాలక గ్రహాలైన శని, రాహువు కుజుడు 6, 8, 11 మరియు 12 అనుసంధానాలను పునరావృతం చేస్తూ, ఆరోగ్య సంక్షోభం/వార్తల నేపథ్యాన్ని బలపరుస్తున్నాయి.

అందువల్ల, ఈ చార్ట్ వేసిన ప్రశ్న విషయానికి బాగా సరిపోతుంది, కానీ దాని ప్రామాణికత మాత్రమే ఆరోపణను నిరూపించలేదు.

మూడో వ్యక్తిగా ఉన్న క్సీ అనారోగ్య

మిగతా.. 2లో

## అష్టదరిద్రాల జగన్‌కు.. "వాటర్ మ్యాన్ చంద్రబాబు" విజన్ ఏం తెలుసు?






నీ ఐదేళ్ల అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చాలక, ఇప్పుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని చూసి ఓర్వలేక విషం కక్కుతున్నావా జగన్ ? ప్రపంచమంతా ఎల్‌నినో భయంతో వణికిపోతుంటే, దాన్ని ముందే ఊహించి ప్రతి చుక్క నీటినీ వృథా కాకుండా ప్రణాళికలు రచించిన సీఎం చంద్రబాబును జాతీయ మీడియా సైతం "వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని ఓ వైపు కొనియాడుతుంటే.. కేవలం నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం "ఎల్లో నినో" అంటూ సీఎం చంద్రబాబు గారి పై నోరు పారేసుకోవడం నీ చౌకబారు రాజకీయాలకు నిదర్శనం

అమ్మకు అన్నం పెట్టనమ్మ చిన్నమ్మకు కొత్త చీర కొన్నట్టుగా.. సొంత తల్లిని, చెల్లిని వెళ్లగొట్టిన నీకు రాష్ట్ర రైతన్నల కష్టాలు ఏం తెలుస్తాయి జగన్? ఒక్క ఛాన్స్ అంటూ నీ దరిద్ర పాదంతో అధికారంలోకి వచ్చి ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్రాన్ని పాలిస్తే జరిగిన ఘోరాలు అప్పుడే మర్చిపోయావా? అన్నమయ్య డ్యామ్‌ను గాలికొదిలేసి వందలాది కుటుంబాలను ముంచేసిన నువ్వా.. ఇవాళ సాగునీటి మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడేది?

విశాఖ ఎల్జీ పాలిమర్స్ విషవాయు లీక్, కచ్చులూరు బోటు ప్రమాదం.. ఒకటా రెండా? ఇలా చెప్పుకుంటూ పోతే నీ ఐదేళ్ల పాలన రాష్ట్రానికి పట్టిన శని కాదా?

ఓ వైపు జాతీయ మీడియాలన్నీ చంద్రబాబు ని "వాటర్ మ్యాన్" అని పొగుడుతుంటే.. ఇంట్లో కూర్చుని పబ్లిసిటీ పిచ్చి ముదిరిన నీకు అది కళ్లమంటగా మారింది. తీవ్ర ఎల్‌నినో పరిస్థితుల్లోనూ పట్టిసీమ ద్వారా 39.5 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి లక్షలాది ఎకరాలను కాపాడిన మహనీయుడిపై

మిగతా.. 9లో

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
# మహానాడు®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం సెప్టెంబర్ 20, 2026 ‖



## విఘ్నేశ్వరుడి లడ్డు వేలంలో పాల్గొన్న బోడేపూడి

**గుంటూరు, మహానాడు:** గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో నందమూరి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా శనివారం ఉత్సాహభరితంగా లడ్డు వేలం నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన లడ్డు వేలంలో పోట్ల శరత్ బాబు – విజయ్ బాబు బ్రదర్స్ 4 లక్షల 15 వేలకు పాట పాడి లడ్డు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ బోడేపూడి వెంకట సుబ్బారావు, టీడీపీ నేతలు మానం శ్రీనివాసరావు, సోమేపల్లి శివ ప్రసాద్, ఉప్పల రామారావు, గుంటుపల్లి భాను, బోడపాటి సుధీర్, మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినాయక నిమజ్జనం ఊరేగింపు కనుల పండుగగా నిర్వహించారు.

## క్రింపింగ్‌కి స్ట్రోక్ కాదు..

మొదటిపేజీ తరువాయి..

విషయం నిర్ధారణకు కోసం, నేను 7వ భావాన్ని ఉపయోగిస్తాను . అతని అనారోగ్యం 7వ భావం నుండి 6 వది, అంటే 12వ భావం ; ఆసుపత్రిలో చేరడం అనే విషయంలో అతని 12వ భావం, మూల 6వ భావం . రెండూ క్రియాశీలకంగా ఉన్నాయి.

రాడికల్ 12వ జూా లో బుధుడు చంద్రుని నక్షత్రంలో ఉన్నాడు; చంద్రుడు 8వ స్థానంలో ఉన్నాడు , అయితే బుధుని స్థాన ఉప-అధిపతి అయిన శని బుధుడు నక్షత్రం లో ఉండి 6/4 తో అనుసంధానం అవుతున్నాడు, శని 12వ స్థానంలో ఉన్నాడు . ఇది ఆరోగ్య సమస్య, వైద్య సంరక్షణ, గోప్యత లేదా నిర్బంధానికి మద్దతు ఇస్తుంది.అయితే, మరింత నిర్దిష్టమైన నిర్ధారణ సూచికలు బలహీనంగా ఉన్నాయి:

మూడో ఇల్లు సోషల్ మీడియా, ప్రింట్,టెలివిషన్ మీడియాలను చూపుతుంది.బుధ తారకు 11–12 అధిపతి శని సబ్ లార్డ్ గా రావడం ,వార్త నిజమైనదే అని చెప్పే తొమ్మిదో ఇల్లులో శని బుధ త్వరలో ఉన్నప్పటికినీ అది అధీకృత మైనదే అని చెప్పే 9 ఇంటి అధిపతి తారతో సంబంధం కలిగి లేదు కానీ వార్తలో అర్ధ సత్యం మిగిలిన సగం అసత్యమని భావించాల్సి వస్తుంది.

బుధ-గురులు స్ట్రోక్ విపత్తును చూపడం లేదు. కానీ క్రింపింగ్ అనారోగ్యం ఢిల్లీ యెండల నేపథ్యంలో జరిగిన చిన్న సమస్య మాత్రమే. శని-రాహు-కుజ గ్రహాల దశ-అంతర-సూక్ష్మ క్రమం కూడా అనారోగ్యం వాస్తవమే అని చెబుతున్నాయి.కానీ వ్యాధి స్ట్రోక్ కాదని నిర్ధారిస్తున్నాయి. స్ట్రోక్ అనే పదం ఆందోళన వ్యాప్తి చేయాలని అసమ్మతి నేత ఉపయోగించిన పదం మాత్రమే

# విశాఖలో పేదలకు పట్టాభిషేకం

మొదటి పేజీ తరువాయి..

రూ.8,874 కోట్ల విలువైన భూమిపై పేదలకు హక్కు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టాలను పంపిణీ చేశారు. పట్టాలు అందుకున్న కుటుంబాల్లో సంతోషం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. “పేదలకు పట్టాభిషేకం చేస్తున్నాం. వారి ఇళ్లపై సర్వహక్కులు కల్పిస్తున్నాం. ఇన్నాళ్లూ మీ ఇళ్లపై మీకు హక్కు లేదనే బాధ ఉండేది. దశాబ్దాల ఆందోళనకు ఇవాళ ముగింపు పలుకుతున్నాం. ఇక మీ ఇళ్లపై వివాదం లేదు.. భయం లేదు.. హక్కు మాత్రమే ఉంటుంది.

కన్వేయన్స్ డీడ్స్ ఇస్తున్నామని, రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఈ భూముల విలువ రూ.8,874 కోట్లు ఉంటుంది. మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉంటుంది. భూమి విలువ పెరిగిందని అమ్ముకోవద్దు. ఈ భూమే మీకు భరోసా... ధైర్యం. 2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వేలాది కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆస్తి హక్కును కల్పించింది.

ప్రజలు ఇచ్చిన అధికారంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఒక్కో ఇటుకా పేరుస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు.. భయం నుంచి భరోసా వైపు.. నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం ఇది పట్టాల పంపిణీ మాత్రమే కాదు.. పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం. హక్కులకు, పిల్లల భవిష్యత్తుకు పట్టాభిషేకం.” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### పంచగ్రామాల సమస్యకు త్వరలో పరిష్కారం

“కూడు, గూడు, గుడ్డ.. ఇదే మా ప్రభుత్వ నినాదం. ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలనే ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేస్తున్నాం. ఇంటి జాగా ఇస్తాం.. ఇల్లు కట్టిస్తాం.. ప్రతి కుటుంబానికి శాశ్వత చిరునామా కల్పిస్తాం. రెండేళ్లలో 5 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించాం. వచ్చే మార్చిలోగా మరో 5 లక్షలకు పైగా ఇళ్లు అందిస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కూటమి ప్రభుత్వ విధానం. విశాఖలోని పంచగ్రామాల సమస్యకు కూడా త్వరలోనే పరిష్కారం చూపిస్తాం. ఇంకా 22 వేల మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది.. వారందరికీ త్వరలో పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. మీ భూమి-మీ హక్కు’ కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తున్నాం. వివిధ జిల్లాల్లో ఇప్పటికే 12 వేల కుటుంబాలకు భూములను క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చాం.

### కాబోయే విశ్వనగరం విశాఖ

విశాఖ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటని ముఖ్యమంత్రి అన్నారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు తొడిగామని చెప్పారు. విశాఖ కాబోయే విశ్వనగరమని, అభివృద్ధి ఫలాల్లో పేదలకూ భాగస్వామ్యం ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

విశాఖను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 145 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను తొలగించామని తెలిపారు. తిరుమలలో 89.4 శాతం పచ్చదనం ఉన్నట్లే విశాఖలోనూ పచ్చదనాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. విశాఖ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడేందుకు కేంద్రం సహకరించిందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. విశాఖ అభివృద్ధి ఇక ఆగదని స్పష్టం చేశారు.

### రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం తీవ్రం

ఎల్‌నినో ప్రభావంతో విశాఖలో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని చంద్రబాబు తెలిపారు. విశాఖకు వచ్చిన వెంటనే తాగునీటి పరిస్థితిపై సమీక్షించానని, సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పోలవరం ద్వారా గోదావరి జలాలను విశాఖకు తీసుకొచ్చి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలు తీసుకొచ్చామని, వాటిని వంశధారకు అనుసంధానించే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మార్కాపురానికి నీరందిస్తున్నామని తెలిపారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు

గత ప్రభుత్వ హయాంలో విశాఖలో భూ వివాదాలు, కూల్చివేతలు, ఇతర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. గత పాలకులు భూ కబ్జాలకు పాల్పడితే.. నేడు కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాలు పంపిణీ చేస్తోందన్నారు. రుషికొండలో నిర్మించిన భవనాల నిర్వహణపై త్వరలో నిర్ణయం తీసుకుని ప్రజలకు ప్రయోజనం కలిగేలా చేస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం పరిశ్రమలను తీసుకొస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని, డేటా సెంటర్ల విషయంలోనూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. విశాఖ ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, అచ్చెన్నాయుడు, బాల వీరాంజనేయ స్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజీ తరువాయి..

ఆత్మవిమర్శ అదే పదాన్నే అటకెక్కించేశారా? లేదా విమర్శలను పట్టించుకోకూడదన్న నిర్ణయాన్ని అమలుచేస్తున్నారా? ఇప్పుడు అన్నగారి ఆత్మగౌరవ నినాదం కూడా అటకెక్కించారా?..

గత రెండేళ్ల నుంచి కూటమి ప్రభుత్వంలో ‘అలవాటుగా మారుతున్న పొరపాట్ల’ను చూస్తే, కూటమి వర్గాలకు ఇలాంటి సందేహాలే తలెత్తుతున్నాయి. అందుకు నిలువెత్తు నిదర్శనమే, విశాఖలో జరిగిన సీఎం చంద్రబాబునాయుడు పట్టాల పండగకు ముందు జరిగిన అలవాటులో పొరపాటు.

విశాఖ కేంద్రంగా 28,445 కుటుంబాలకు ఇళ్ల స్థలాలపైహక్కులు కల్పిస్తూ , పట్టాలివ్వడంతోపాటు..11 మండలాల్లో 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడంతోపాటు, 19,33,853 చదరపు గజాల స్థలాన్ని రెగ్యులరైజ్ చేసే భారీ కార్యక్రమం నిర్వహించారు. నిజానికి ఇది ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే నిర్ణయం. పేదలలో కాంతిరేఖలు నింపే పట్టాల పండగే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇది ఒక కోణం మాత్రమే.

ఆత్మగౌరవమే అసలైన రెండో కోణం. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం తర ఫున యధావిధిగానే సమాచార శాఖ కొన్ని పత్రికలకు ప్రకటనలు విడుదల చేసింది.అందులో ఎప్పటిమాదిరిగానే ఒకవైపు ప్రధానిమోదీ, మరోవైపు సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మాత్రమే పెట్టారు.

నిజానికి విశాఖలో జరిగిన కార్యక్రమం రెవిన్యూ శాఖకు సంబంధించినది. ఆ ప్రకారంగా కనీసం మొహమాటానికయినా.. రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫొటో కూడా ‘ఎవరికీ కనిపించనంత’ చిన్నసైజులో అయినా పెట్టాలి. అయితే రెవిన్యూ మంత్రి అనగాని ఫొటో లేకుండా, సమాచార శాఖ కమిషనర్ పేరుతో యాడ్స్ విడుదల చేయడం మళ్లీ గత్తరకు దారితీసింది.

ఇటీవల జరిగిన ఇరిగేషన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలోనూ, ఆ శాఖ మంత్రి రామానాయుడు ఫొటో లేకుండానే ప్రకటన విడుదల చేయడంపై సోషల్ మీడియాలో దుమ్ము రేగింది. సమాచార శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. “ఇది మంత్రులను అవమానించటమే.. అసలు ఇరిగేషన్ కార్యక్రమానికీ పవన్-లోకేష్ ఫొటోలకూ సంబంధం ఏమిటి? మిగిలిన మంత్రులకు ఆత్మగౌరవం ఉండదా? గతంలో జగన్ చేసిన పొరపాటును విమర్శించి అధికారంలోకి వచ్చిన మీరు కూడా ఇప్పుడు చేస్తున్నది అదే కదా” అంటూ సోషల్‌మీడియాలో తలంటారు.

మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు అయితే మరో అడుగుముందుకేసి.. “ గతంలో తెలంగాణలో కేసీఆర్ 68 రోజులు ఆయన.. మహమ్మద్ అలీ మాత్రమేఉండి, కేబినెట్ లేకుండా ప్రభుత్వం నడిపారు. మరి మరు కూడ త్రిసభ్య కేబినెట్‌తో పరిపాలన చేయవచ్చుకదా? ఎందుకు ఖర్చు దండగ’ అంటూ మంత్రులంతా ఉత్సవ విగ్రహాలే అంటూ.. ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ సంచలనం రేపి, చర్చనీయాంశమయింది.

అదేరోజు ‘మహానాడు’లోనూ ఇరిగేషన్ మంత్రి రామానాయుడుకు జరిగిన పరాభవంపై కథనం వెలువడింది. సమాచార శాఖ నిర్లక్ష్యాన్ని తూర్పారపడుతూ ‘మహానాడు’లో రాసిన కథనం– ఏబీవీ వ్యంగ్యాస్త్రాలపై, మరుసటిరోజు జరిగిన క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు స్పందించారు.

‘మీకు ప్రొటోకాల్ పాటించాలని తెలియదా? మీ అవగాహనా రాహిత్యం వల్ల సమస్యలు వస్తున్నాయి. దానిని వైసీపీ వాళ్లు వాడుకుని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇకపై ప్రభుత్వ ప్రకటనల్లో చ్చితంగా ప్రొటోకాల్ పాటించాల్సిందే” అని సమాచార శాఖ డైరక్టర్‌ను ఆదేశించారు. దానితో ఇకపై ప్రభుత్వ ప్రకటనలో, తమ ముఖాలు కనిపిస్తాయని– ఇప్పటివరకూ ఆ ప్రకటనల్లో ఫొటోలకు కరువాచిపోయిన మంత్రులు పాపం చాలా ఆశపడ్డారు. సీఎం ఆదేశాలు పాటిస్తారని అందరిలా ఆశించారు.

బట్.. సేమ్ టు ‘షేమ్’. తాజా రెవిన్యూ శాఖ కార్యక్రమంలో కూడా, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫొటో లేకుండానే ప్రకటన విడుదలయిందంటే తప్పెవరిది? శిక్ష ఎవరికి? సహజంగా ప్రభుత్వ ప్రకటనకు సీఎం ఆమోదం లభిస్తేగానీ అది విడుదల కాదు. మరి ఇప్పుడు కూడా సమాచార శాఖ మంత్రి అనగాని ఫొటో పెట్టి డిజైన్ చేసిందా? లేదా? ఒకవేళ అధికారులు మంత్రి ఫొటో పెట్టకపోతే.. ముందస్తుగా దానిని పరిశీలించే సీఎంఓ అధికారులు, మంత్రి గారి ఫొటో పెట్టాలని ఎందుకు సూచించలేదు?

లేకపోతే.. మంత్రుల ఫొటో లేకపోయినా ఫర్వాలేదులే అనుకున్నారా? అదీకాకపోతే.. ‘పైనుంచి’ వచ్చిన ఆదేశాల ప్రకారమే ఈ ‘ఆట’ ఆడుతూ, నెపం అధికారులపై నెట్టేస్తున్నారా? అన్నవి తేలాల్సిన ప్రశ్నలు.

దేశ రాజీ యాల్లో భూకంపం పుట్టించిన తెలుగుదేశం నినాదమే ఆత్మగౌరవం. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడివీధిలో తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ బానిస-పరాధీన రాజకీయాలపై అగ్గిరాముడయిన అన్నగారు పుట్టించిన అదే ‘తెలుగుదేశం’లో, ఇప్పుడు అదే ఆత్మగౌరవం తరిగిపోతుండటం సీనియర్లకే కాదు. ఆ పార్టీ జండా మోసే సైనికులకూ జీర్ణించుకోలేని అంశమే.

తాజాగా రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జరిగిన అవమానంపై మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు సోషల్‌మీడియా వేదికగా మరో ఘాటయిన వ్యంగ్యాస్త్రం సంధించారు. “మంచి మనిషికో మాట,.... అంటారు. మళ్లీ అదే సీను. రెవిన్యూ మంత్రి ఫొటో ఉండదు. పరిపాలన మీద పట్టు తప్పితప్పిపోయినట్లుంది. మొన్ననే సంబంధిత మంత్రి పుటావ్ ఉండాలని ముఖ్యమంత్రి గారు ఆగ్రహవేసాలు వ్యక్తం చేశారు కదా’ అంటూ తనదైన శైలిలో వేసిన సెటైర్లు సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

మరి ప్రభుత్వమే మంత్రులకు గౌరవం ఇవ్వకపోతే ఇక ప్రతిపక్షాలు, ప్రజలే కాదు. వారి శాఖల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు మంత్రులను ఎలా గౌరవిస్తారు? ఎందుకు భయపడతారు? కొంపదీసి.. మంత్రులకు ఆత్మగౌరవం ఎందుకనుకుంటున్నారా? వారికి పదవులివ్వడమే ఎక్కువ. ఇక ఫొటోలెందుకని భావిసున్నారా ఏంటి? అన్నది సోషల్‌మీడియా సైనికులు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు.

## ఏది చేసినా పక్కా ప్లానింగ్, స్కెచ్!

(బాబు)

గ్రీన్ ఛానెల్ ద్వారా లిక్కర్ కరెన్సీ కంటైనర్లు రావడానికి తాడేపల్లి ప్యాలెస్ ఇరుగూ పొరుగు దృష్టి పడకుండా ఏమి చేశారో తెలుసా?





అటువైపు వేరే వారు తొంగి చూడకుండా నిత్యం 144 సెక్షన్ పెట్టేవారు.

తాడేపల్లి కాలువ కట్ట వెంట ఉన్న అమరా రెడ్డి కాలనీ మరియు కేఎల్ రావు కాలనీ లలో దశాబ్దాలుగా పేద ప్రజలు ఇరిగేషన్ స్థలాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకొని ఉండేవారు.

జగన్ నివాసానికి ఇవి సమీపంలోనే ఉండటంతో సీఎం భద్రత, రోడ్ల వెడల్పు, సుందరీకరణ కారణాలతో 2021లో ప్రభుత్వం అక్కడ ఉన్న 321 ఇళ్లను ఖాళీ చేయించారు.

జగన్ అధికారంలో ఉన్న 5 ఏళ్ల కాలంలో (2019–2024) తాడేపల్లి-రేవేంద్రపాడు రహదారితో పాటు ఆయన ఇంటికి దారితీసే 3 ప్రధాన రోడ్లను పోలీసులు పూర్తిగా మూసివేశారు.

సాధారణ పౌరులు, స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు తమ నివాసాలకు వెళ్లేందుకు అనుమతించకపోవడంతో వారు దాదాపు 1.5 కి.మీ నుండి 2 కి.మీ అదనంగా చుట్టూ తిరగాల్సి వచ్చింది.

రక్షణ కోసం కంచెలు (Barricades), టైర్ కిల్లర్లు (Tyre Killers), స్పైక్ బారియర్లు, బంకర్లు మరియు రైన్ ప్రూఫ్ టెంట్లను నిర్మించి రహదారిని భద్రతా జోన్‌గా మార్చారు.

రహదారి మధ్యలో ఉండిన “భరతమాత విగ్రహాన్ని” కూడా రోడ్డు విస్తరణ పేరుతో తొలగించడం అప్పట్లో వివాదాస్పదమైంది.

ప్రైవేట్ యజమానుల భూములను, రైతుల స్థలాలను బలవంతంగా ప్రభుత్వ/వివాదాస్పద భూముల జాబితాలోకి (22-A) చేర్చి, అధికారులను ఉపయోగించి ఆ భూములను హెలిప్యాడ్ అవసరాల కోసం దారి మళ్లించారు .

తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిప్యాడ్ నిర్మించిన భూమి (సర్వే నంబర్లు 223, 226/జ2 లోని దాదాపు 10.4 ఎకరాలు) దశాబ్దాలుగా రైల్వే మరియు ప్రభుత్వ భూమి అని, అది ఎవరి ప్రైవేట్ రైతులకు చెందిన వ్యవసాయ భూమి కాదని ఒకసారి,

గతంలో ఈ స్థలాన్ని ఈఐడీ ప్యారీ ఫెర్టిలైజర్ కంపెనీకి లీజుకు ఇచ్చారని, ఆ భూములు 2015–2016 టీడీపీ హయాంలోనే కలెక్టర్ స్వాధీనంలో మరియు రికార్డుల్లో నమోదు చేయబడ్డాయని బుకాయించారు.

విమానయాన సంస్థ నిబంధనలు మరియు ముఖ్యమంత్రి భద్రతా కారణాల రీత్యా అనుమతులు తీసుకునే హెలిప్యాడ్ నిర్మించామని, ఎవరి వద్ద నుంచి భూములు లాక్కోలేదని వైఎస్సార్‌సీపీ పేర్కొంది.

ఆ కంటైనర్లు వస్తుంటే తనిఖీలు ఉండేవి కావు. చాలా స్పీడుగా రావడానికి గ్రీన్ ఛానల్ పెట్టారు. సమీపంలోనే మరో డెన్ పెట్టి అందులో డంప్ చేసి డిస్ట్రిబ్యూషన్ చేస్తూ గూగుల్ టెకౌట్స్ ద్వారా దొరికిపోయి అరెస్ట్ అయ్యి, జైళ్లలో ఉండి, బెయిల్ మీద బయటకు వచ్చారు.

## లిక్కర్ స్కాం కరెన్సీ రివర్స్ జర్నీ!

- **వ్యూహాత్మక “జేబుల స్కేన్”: జబ్బుల గబ్బు మద్యం సొమ్ము.. జగనన్న జేబుకే!**
- **“కలెక్షన్ నుంచి కనెక్షన్ వరకు” సాగిన ఒక పర్ఫెక్ట్ సప్లై చైన్!**
- **రూ. 3,200 కోట్ల కలెక్షన్ల వెనుక నడిచిన ‘పక్కా ప్లానింగ్’!**



(చాకిరేవు)

జగన్ బటన్ నొక్కడంతో డబ్బులు పడ్డాయో లేదో. కానీ పక్కాగా లెక్కలేసి కలెక్షన్లు నొక్కడం మాత్రం పక్కా అని ఈడీకి తాజాగా కలెక్షన్ల కనెక్షన్లు అర్థం అయ్యింది! ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ వేదికగా జరిగిన జగన్ మద్యం స్కాం మహోత్సవం’లో బయటపడుతున్న నిజాలు చూస్తుంటే, అబ్బో.. ఎంతటి దూరదృష్టి! ఎంతటి ఆర్థిక నైపుణ్యం! అని మేధావులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు.

ఈ కేబుల్ నెట్‌వర్క్‌ను మించిన తాడేపల్లి కపుల్’వసూళ్ల నెట్‌వర్క్’ అసలు ఎలా నడిచిందో ఒకసారి చూద్దాం:

### 1. హోమ్ డెలివరీ కాదు.. “హోమ్ లెక్కింపు”!

**రూల్ నంబర్ వన్:** వ్యాపారం చిన్నదైనా, పెద్దదైనా గల్లా పెట్టె ముందు తామే కూర్చోవాలి! మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ప్రతి నెలా ఏకంగా రూ. 50 నుంచి 60 కోట్లు లంచాలుగా రాబట్టవచ్చని సాక్షాత్తూ నాటి ముఖ్యమంత్రి గారి ఇంట్లోనే కూర్చుని మహా మేధావులు లెక్కలేశారట! ఐదేళ్లలో ఇలా పిండుకున్నది అక్షరాలా రూ. 3,200 కోట్లకు పైగా! అంటే ప్రభుత్వ ఖజానాకి చిల్లి గవ్వ రాకపోయినా, ప్యాలెస్ ఖజానా మాత్రం కలకలలాడిపోయిందన్నమాట.

దాని కోసం ఏకంగా కరెన్సీ కంటైనర్ గ్రీన్ ఛానల్ ఓపెన్ చేశారు. దానికి సీఎం ఉండే ప్యాలెస్ కు వెళ్లే చెకింగులు కూడా ఉండేవి కావు అని ఎన్నికల సమయంలో వాటి స్పీడ్ మనం చూశాం.

### 2. నమ్మకస్తులైన ‘వసూళ్ల రాజా’లు

ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వస్తుంటే ఎవరినో నమ్మితే ఎలా? అందుకే వ్యవస్థను చాలా సిస్టమాటిక్‌గా డిజైన్ చేశారు.

**ప్రధాన సూత్రధారి:** రాజ్ కేసిరెడ్డి గారు వసూళ్ల రాకెట్‌కు డ్రైవర్‌గా మారారు.

**మొదటి స్టాప్:** వసూలైన సొమ్మును ముందుగా వైఎస్ అనిల్ రెడ్డి (జగన్ గారి పెదనాన్న కొడుకు), గోవిందప్ప బాలాజీ (భారతి సిమెంట్స్ డైరెక్టర్)లకు పదిలంగా అందజేసేవారు.

**కస్టడీ & ఫిల్టరింగ్:** అక్కడి నుంచి ధనుంజయరెడ్డి (సీఎంవో కార్యదర్శి), కృష్ణమోహన్‌రెడ్డి (ఓఎస్డీ), ఎంపీలు మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిల చేతుల్లోకి మారేది.



వీరంతా ఏదో ఉచిత సేవ చేయడం లేదుగా! తమ కష్టానికి తగిన ‘హ్యాండ్లింగ్ ఛార్జీలు’ (సొంత వాటాలు) మినహాయించుకుని, సింహభాగాన్ని ప్యాక్ చేసి నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌లోని జగన్ జేబులకే చేరవేసేవారు. ముఖ్యంగా జగన్ సతీమణి భారతి గారి ఆర్థిక వ్యవహారాలు చూసే ఆయనే ఈ ‘క్యాష్ కౌంటింగ్’ మాస్టర్ అని సమాచారం!

### 3. రవాణాలోనూ ‘స్పెషల్ డిస్కౌంట్’.. అంబటి గారి హస్తవాసి!

లంచాల రూపంలోనే కాదు, మద్యాన్ని డిపోల నుంచి షాపులకు చేరవేసే రవాణా కాంట్రాక్టుల్లోనూ ఒక రేంజ్ వినోదం నడిచింది:

కలెక్టర్ల పవర్స్ కట్: గతంలో కాంట్రాక్టులు ఇచ్చే కలెక్టర్ల కమిటీల వల్ల ‘కమిషన్లు’ సరిగ్గా రావట్లేదని గ్రహించి, ఆ విధానాన్నే రద్దు చేసి ఆూరా-దీజూ చేతికే అధికారాలు ఇచ్చేశారు.

**ఛార్జీల డబుల్ ధమాకా:** ఒక మద్యం బాక్సు రవాణా ఛార్జీని రూ. 19.68 నుంచి ఏకంగా రూ. 35.57 కి పెంచేసి, ఊరికే రూ. 195 కోట్లను అదనంగా దోచేసారు.

**మాజీ మంత్రి ఎంట్రీ:** ఇక ఈ రవాణా దందాలో మాజీ మంత్రి అంబటి రాంబాబు గారి అనుచరుడు ముర్రి సుబ్బారెడ్డికి సబ్ కాంట్రాక్టులు దక్కాయి. ఆ డబ్బులు కాస్తా ‘మనీ లాండరింగ్’ వాషింగ్ మెషీన్లో పడి ఎటు పోయాయో తేల్చేందుకు ఇప్పుడు ఈడీ వారు అంబటి గారికి రెడ్ కార్పెట్ పిలుపు (నోటీసులు) ఇచ్చారు!

### కుక్కకున్న జగన్ గారి జేబు కుట్టు ఊడింది!

ప్రజాసేవ అంటే సొంత సేవ అని, వ్యవస్థలను మార్చడం అంటే జేబులు నింపుకోవడమేనని నిరూపించిన ఈ మద్యం కుంభకోణం కథనం ఇప్పుడు అప్రూవర్ వాంగ్మూలంతో స్పష్టంగా తెరపైకి వచ్చింది.

రోజులు మారాయి, ఇప్పుడు ఈడీ, సీఐడీల విచారణల ముల్లు తిరిగింది. కాలమే నిర్ణయిస్తుందని నేతలు అంటున్నా, “ఆ లంచాల సొమ్ము మాత్రం జగన్ జేబులకే చేరింది” అనేదే ఇప్పుడు అసలు సిసలైన హాట్ టాపిక్!

# కంటికి కనిపించని నిశ్శబ్ద సైనికుడు కిలారు రాజేశ్

### ● నమ్మకానికి నిలువెత్తు రూపం

లైమ్‌లైట్ వద్దన్నా.. బాధ్యతలే ఆయన్ని వెతుక్కుంటూ వచ్చాయి!

అది మైకుల హోరు, కెమెరాల హడావుడి కనిపించే ప్రపంచం కాదు. వెలుగులు ప్రసరించే వేదిక వెనుక, రాత్రింబవళ్లు నిశ్శబ్దంగా రగిలే ఒక ఐరన్ విల్ కథ.

కంటికి కనిపించని ఆ నిశ్శబ్ద సైనికుని పేరు కిలారు రాజేశ్.

### బాల్యం నుండి బంధం.. నమ్మకానికి నిలువెత్తు రూపం

హైదరాబాద్ భారతీయ విద్యాభవన్ తరగతి గదుల్లో మొదలైన ఓ సాదాసీదా బాల్య స్నేహం, ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుతుందని ఆ రోజు ఎవరూ ఊహించలేదు.

విజయవాడలో ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఇంట పుట్టి, అమెరికాలోని రాబర్ట్ మోరిస్ యూనివర్సిటీలో ఉన్నత విద్య పూర్తి చేసిన రాజేశ్ ముందు అవకాశాలెన్నో ఉన్నాయి. కానీ మిత్రుడు నారా లోకేశ్ పిలుపు వినగానే, పార్టీ అత్యంత కష్టకాలంలో ఉన్న వేళ, నిశ్శబ్దంగా వచ్చి అడుగుపెట్టారు.

అధికారంలో ఉన్నప్పుడు పక్కన నిలిచేవారు వేలల్లో ఉంటారు. కానీ కష్టకాలంలో “నేనున్నాను” అని దశాబ్దాలపాటు కొండంత అండగా నిలబడటం సామాన్యమైన విషయం కాదు.

### ‘యువగళం’: వ్యూహం వెనుక రణభేరి

3,132 కిలోమీటర్లు. వందలాది రోజులు. లక్షలాది మంది జనం. లోకేశ్ అడుగులు వార్తల్లో నిలిచాయి. కానీ ఆ అడుగుల వెనుక నడిచిన వ్యూహంలో కీలక పాత్ర రాజేశ్‌ది.

**అడ్డంకులు ఎదురైనా ఆగని అడుగు:** మైకులు తీసుకున్నారు. వాహనాలు జప్తు చేశారు. అనుమతులు రద్దయ్యాయి. రాత్రికి రాత్రే వ్యూహం మార్చాల్సిన పరిస్థితి. అయినా ప్రత్యామ్నాయ మార్గాలు, సమాచార వ్యవస్థలు, పక్కా భద్రతతో ‘ప్లాన్ బి’ సిద్ధమైంది. పాదయాత్ర ఒక మిలిటరీ ఆపరేషన్‌లా ముందుకు సాగింది.

**కంటిమీద కునుకు లేని రోజులు:** లోకేశ్ విశ్రాంతి తీసుకునే అర్ధరాత్రి వేళ, రాజేశ్ టీమ్ మేల్కొనేది. మరుసటి రోజు రూట్ మ్యాప్, స్థానిక సమన్వయం, ఏర్పాట్లు అన్నీ ముగిసేసరికి మళ్లీ సూర్యోదయం. ఎండ, వాన, అలసట అనే మాటలకు ఆయన నిఘంటువులో చోటే లేదు.

### విచారణలు.. ఒత్తిళ్లు.. చెదరని చిరునవ్వు

కష్టకాలం పార్టీ తలుపు తట్టింది. అధినేతనే అరెస్ట్ చేసి జైలుకు పంపిన రోజులవి. ఆ ఒత్తిడి రాజేశ్‌నూ తాకింది. వరుస కేసులు, నోటీసులు, గంటల తరబడి సుదీర్ఘ విచారణలు, హైదరాబాద్‌లోని ఆయన నివాసం చుట్టూ గుర్తుతెలియని వ్యక్తుల కదలికలు.ఒక సామాన్య మనిషిని మానసికంగా కుంగదీయడానికి ఇవన్నీ చాలు.

కానీ రాజేశ్ చెదరలేదు. చట్టానికి గౌరవం ఇస్తూనే విచారణను ఎదుర్కొన్నారు. అక్కడి నుంచి బయటకు వచ్చిన మరుక్షణమే, మళ్లీ పార్టీ వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. ఆయన ధైర్యం చూసి ప్రత్యర్థులే విస్తుపోయారు.

### 2024 మహాసంగ్రామం: రెండు సైన్యాలను కలిపిన వారధి

టీడీపీ-జనసేన పొత్తు కుదిరింది. కానీ క్షేత్రస్థాయిలో రెండు పార్టీల శ్రేణులను ఒక్కటిగా నడపడం కత్తిమీద సాము. అక్కడ ఏ చిన్న తేడా వచ్చినా కూటమి పునాదులే కదిలిపోతాయి.


అక్కడ రాజేశ్ ఒక దౌత్యవేత్తగా మారారు. జనసేన ముఖ్య నేతలతో సమన్వయం, పార్టీ క్షేత్రస్థాయి అసంతృప్తులకు నచ్చజెప్పడం, ప్రొఫెషనల్ వార్ రూమ్‌ల ద్వారా నియోజకవర్గాల డేటాను విశ్లేషించి అధినాయకత్వానికి అందించడం. ప్రతి క్షణం ఊపిరి సలపని బాధ్యతను ఆయన భుజానికెత్తుకున్నారు. సహనంతో, సమన్వయంతో ప్రతి అడ్డంకినీ దాటారు.

ఫలితం? ఏపీ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని తిరుగులేని విజయం.

### మైకులకు దూరంగా.. మనసులకు దగ్గరగా

ఈ రోజుకీ ఏ టీవీ డిబేట్‌లోనూ రాజేశ్ కనిపించరు. పవర్ కారిడార్లలో అత్యంత కీలకమైన మనిషి అయినా, ఆయన ఎప్పుడూ అధికారాన్ని కాదు,





దాని వెనుక ఉన్న బాధ్యతనే చూశారు. పదవుల కోసం ఏ రోజూ ఆరాటపడలేదు.

సాయం కోరి వచ్చిన ప్రతి నిజాయితీపరుడికీ అండగా నిలిచే మంచి మనసు, స్నేహానికి ప్రాణమిచ్చే విశ్వసనీయత. ఈ రెండే ఆయన్ని తెరవెనుక వ్యూహకర్తగా మాత్రమే కాదు, పార్టీ గుండెలో స్థానం సంపాదించిన ‘రియల్ లీడర్’గా నిలబెట్టాయి.

### “అధినేత నమ్మకమే నా ఊపిరి.. పార్టీ విజయమే నా గమ్యం!”

ఈ మాటను నినాదంగా కాదు, జీవన విధానంగా మార్చుకున్న మనిషి. వేదికపై వెలుగులు పంచేవారికి చప్పట్లు దక్కుతాయి. ఆ వెలుగును నిలబెట్టేవారికి దక్కాల్సింది కృతజ్ఞత.

కిలారు రాజేశ్ గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు! తెరవెనుక కొండంత బలమై నిలిచిన మీ ప్రయాణం, ఆరోగ్యంతో, ఆనందంతో, మరెన్నో విజయాలతో ఇలాగే సాగాలని మనసారా కోరుకుంటున్నాం.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

# మహానాడు

Mahanaadu Media

3

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం సెప్టెంబర్ 20, 2026



విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు





## త్వరలో కరువు మండలాల ప్రకటన

- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు
- సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత
- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ
- రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, మహానాడు:**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు.

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ -ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### 513 మండలాల్లో కరువు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు.

కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

### ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు.

నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (APMIP) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

### తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## రేవంత్ రెడ్డి రిబ్బన్ రెడ్డిగా మారారు

- మొఘల్ చక్రవర్తి, హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారు
- బీజేపీతో కుమ్మక్కు అయ్యి డైవర్షన్ పాలిటిక్స్ చేశారు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, మహానాడు:**

ప్రధాన ప్రతిపక్షం గొంతు అసెంబ్లీలో వినిపించకుండా కుట్ర చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలు దుశ్శాసన పర్వాన్ని తలపించాయి. వన్ సైడ్ అసెంబ్లీ సమావేశాలు జరుపుకుని ప్రజాస్వామ్యబద్ధంగా నడిపామని శ్రీధర్ బాబు అంటున్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప అసెంబ్లీలో ఏమీ జరగలేదు. 463 పేజీల క్యూర్ బిల్లును అర గంటలో పాస్ చేశారు. హామీల అమలులో విఫలం అనే టీ షర్టులు వేసుకుంటే తప్పు ఏంటి...? రాహుల్ గాంధీ రాతలు, ఫోటోలు ఉన్న టీ షర్టులు వేసుకుని ఎందుకు పార్లమెంట్‌కు వెళ్లారు.

దేశంలో అన్ని అసెంబ్లీలు పార్లమెంట్ సాంప్రదాయాలు పాటిస్తాయి. మమ్మల్ని అసెంబ్లీ గేటు వద్ద ఎందుకు ఆపారు. మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమిన పోలీసులపై ఎందుకు కేసు పెట్టలేదు. డీజీపీ ఆటవిక రాజ్యం నడుపుతున్నారు. చావు డప్పు పేరుతో కేసీఆర్ ఇంటిపై దాడి చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి తొత్తులుగా మారారు. రేవంత్ రెడ్డికి పెయిడ్ బ్యాచ్‌లా పోలీసులు మారారు.

మమ్మల్ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి బీజేపీ వాళ్లను అసెంబ్లీలో పెట్టుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యి అసెంబ్లీని నడిపించుకున్నారు. రేవంత్ రెడ్డి రిబ్బన్ రెడ్డిగా మారారు. బీజేపీతో కుమ్మక్కు అయ్యి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురువుకు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం అలవాటు.

కేసీఆర్ కుటుంబం ఆస్తులు, రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధంగా ఉన్నారా? కేసీఆర్ 300 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదని తేలితే రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా...?




కేసీఆర్ 300 ఎకరాల భూమి కబ్జా చేశారని తేలితే మేము అంతా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్ ఇచ్చిన ఆఫర్‌కు రేవంత్ రెడ్డి సిద్ధమా...? భూముల వద్దకు వెళ్లడానికి కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఏం సంబంధం. జన్వాడ భూముల వద్దకు వెళ్లడానికి ప్రజా భవన్‌లో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు రెడీగా ఉన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ భూముల వద్దకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపడానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు.

మన్నే క్రిశాంక్ ఇంటి తాళాలు పగలగొట్టారు.. మీరు పోలీసులా దొంగలా? రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతి బయటకు రావద్దని ఇదంతా చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సోదరుడు కంపెనీకి 200 కోట్ల విలువైన భూమిని 7 కోట్లకే కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి మొఘల్ చక్రవర్తి, హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ జన్వాడ భూములు, హరీష్ రావు భూములు ఇప్పుడు కొనుక్కున్నవి కావు.

రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మరు.. దానం నాగేందర్‌లాగా పార్టీ ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి. రేవంత్ రెడ్డి లక్కీ భాస్కర్ సీఎం.. పచ్చ కాంగ్రెసోళ్ల చేతిలో అచ్చ కాంగ్రెసోళ్లు అతలాకుతలం అవుతున్నారు. అచ్చ కాంగ్రెసోళ్లు రేవంత్ రెడ్డిని మార్చి వేరే సీఎంను పెట్టుకోండి.. అని ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**పార్టీలో అంతర్గత గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాలి**

**వైఎస్ షర్మిలా రెడ్డి**

**విజయవాడ, మహానాడు:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపునిచ్చారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి పీవీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో వైఎస్ షర్మిలా రెడ్డి జూమ్ కాల్ ద్వారా పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని షర్మిలా రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ఆకాంక్షించారని, ఆయన ఆశయాన్ని నెరవేర్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ ఒక్కటే లౌకిక పార్టీ అని, కాంగ్రెస్ అంటే సమానత్వం, లౌకికవాదమని అన్నారు. పేదల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.

యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభించేది కాంగ్రెస్‌లోనే అని షర్మిలా రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ రెండూ మోదీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆమె ఆరోపించారు. టీడీపీ, వైసీపీలపై ప్రజల్లో తీవ్ర అసహనం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రానికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడిందని షర్మిలా రెడ్డి అన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల ముందున్నది ఒకటే అజెండా.. అది పార్టీ బలోపేతమేనని షర్మిలా రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా పీవీ మోహన్ రావడం హర్షణీయమన్నారు. ఆయన సూచనలు, సలహాలతో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పీవీ మోహన్ సీనియారిటీ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐసీసీ నుంచి రాష్ట్ర కాంగ్రెస్‌కు పూర్తి సహకారం అందించేందుకు పీవీ మోహన్ కృషి చేయాలని కోరారు.

## మహిళా క్రికెట్ ప్రతిభకు వేదికగా విమెన్ ఏపీఎల్

**మంగళగిరి మహానాడు:**

మంగళగిరిలో మహిళల ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (విమెన్ ఏపీఎల్) టీ20 క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో మొత్తం 13 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. తొలి మ్యాచ్‌కు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. మహిళా క్రికెటర్ల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న విమెన్ ఏపీఎల్ అభినందనీయమని ఆమె అన్నారు.

మహిళలను క్రీడల్లో ప్రోత్సహించడం, మహిళా సాధికారతను బలోపేతం చేయడమే విమెన్ ఏపీఎల్ లక్ష్యమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళా క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్రానికి, దేశానికి మంచి క్రీడాకారిణులను అందించడంలో లీగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మంగళగిరి ఏసీఏ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆయన సహకారంతో స్టేడియం ఆధునికీకరణ, ఫ్లడ్‌లైట్లు, ప్రేక్షకుల సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యాయని గళ్లా మాధవి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల నిర్వహణకు మంగళగిరి ప్రధాన వేదికగా ఎదుగుతోందన్నారు.




## 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

**నూతన పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనలో చేతివాటానికి తావివ్వొద్దు**

**చేనేతల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు**

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**అమరావతి/శ్రీసత్యసాయి, మహానాడు:**

50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎటువంటి అక్రమాలు, అవినీతి తావులేకుండా అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందజేసేలా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో నేతన్నల దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న చేతివాటంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో సదుద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న లక్ష్యాన్ని నీరు గార్చుతున్న అధికారులపై కొరడా ఝుళిపించారు. దరఖాస్తుల పరిశీలన పేరుతో పచ్చనోట్లకు కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయించారు.


శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు.

నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకంపై అమలు తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...వాటి పరిశీలిన గురించి ఆరా తీశారు. నూతన పెన్షన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16,521 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 84 వేలకుపైగా చేనేతలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.

శ్రీసత్యసాయి, అనంతపురం సహా పలు జిల్లాల్లో దరఖాస్తు దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు తెలిసిందని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. చేనేతలందరికీ ఆర్థిక మేలు కలుగజేయాలన్నది సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం సహా పలు పథకాలను ఇటీవల ప్రారంభించారన్నారు. ఇపుడు 50 ఏళ్లు నిండిన చేనేతలకు నూతన పెన్షన్లు అందజేయాలని నిర్ణయించారన్నారు.

సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నీరుగార్చేలా కొందరు ఉద్యోగులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులొస్తున్నాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు.

అర్హులైన ప్రతి నేతన్నకూ పెన్షన్ అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఎటువంటి అపోహలకు నేతన్నలు గురికావొద్దని, ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరంలేదని చేనేతలకు తెలిపారు. అర్హత ఉంటే



ప్రభుత్వమే పెన్షన్ అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు దరఖాస్తుల పరిశీలిన సమయంలో చేనేతల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని మంత్రి సవిత మండిపడ్డారు. తాము ఇచ్చే అనుమతులతోనే పెన్షన్లు వస్తాయంటూ డీవో రమణారరెడ్డి. ఏడీవో శీనా నాయక్ నేతన్నల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి గండికొడుతున్న ఆ ఇద్దరు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాను ఆదేశించారు. చేనేతల నుంచి వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. అర్హులను గుర్తించే సర్వేలో రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల్లో పర్యటించి స్వయంగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.

మంత్రి ఆదేశాల మేరకు ఆ ఇద్దరు ఉద్యోగులనూ తొలగిస్తూ కమిషనర్ రేఖారాణి ఉత్తర్వులు జారీచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు పాల్గొన్నారు.

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
# మహానాడు ®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం సెప్టెంబర్ 20, 2026




# అర్హులైన కళాకారులందరికీ త్వరలోనే ఐడీ కార్డులు

### రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కందుల దుర్గేష్

### ఘనంగా మహాకవి బోయి భీమన్న జయంతి ఉత్సవాలు

**విజయవాడ, మహానాడు:** ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక,



సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రివర్యులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోయి భీమన్న జీవిత ఛాయాచిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి, బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేడుకలో భాగంగా గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లుని 'బోయి భీమన్న అవార్డు-2026'తో పురస్కరించారు. ఆయనకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ. 2,00,000 నగదు పారితోషికం చెక్కును మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మహాకవి బోయి భీమన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచనల ద్వారా అమరుడయ్యారు, ప్రాతఃస్మరణీయుడిగా నిలిచారు. ఆయన కవితాధోరణికి, ఉదాత్త భావజాలానికి నిజమైన అర్ధాంగి, సర్వస్వం ఆయన సతీమణి హైమావతి. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్పృహను, చైతన్యాన్ని రగిలించాయి. సీఎం



చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో చర్చించి, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న భీమన్న కళాపీఠాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటాం.. అన్నారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు, బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, వారి కుటుంబ సభ్యులు, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, అధికారులు సుమన్, శ్రీనివాస్, పలువురు ప్రముఖ రచయితలు, కవులు మరియు కళాకారులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 అంబులెన్సులనూ పాముకాటు విరుగుడు మందు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, మహానాడు:** ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదని వైద్య, ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 19 నుంచి 25వ తేదీ వరకు అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారంనాడు పోస్టర్ ఆవిష్కరించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు, నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని స్థాయిల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో ఉందన్నారు. పాటు కాటు విరుగుడుకు సంబంధించి వైద్య సేవల్ని బాధితులకు మరింత చేరువ చేసేందుకు 108 వాహనాల్లోనూ మందును అందుబాటులో ఉంచామన్నారు. ఈ సేవల ద్వారా 9 మందికి తక్షణ వైద్య సాయాన్ని అందించి ప్రాణాల ముప్పు నుంచి కాపాడామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో గత మూడేళ్లలో పాము కాటు కేసులు దాదాపు 4,500 నుంచి 4,800 మధ్య నమోదయ్యాయి. 2023లో 4,809, 2024లో 4,573, 2025లో 4,702 కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు 4,111 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కేసులు పెరుగుతూ జూలైలో 890, ఆగస్టులో 1,051 కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి-ఆగస్టు మధ్య శ్రీకాకుళంలో అత్యధికంగా 706 పాము కాటు కేసులు నమోదయ్యాయి. పశ్చిమగోదావరిలో 369, విజయనగరంలో 307, కృష్ణాలో 296, ఏలూరులో 271 కేసులు నమోదయ్యాయి. తీర, గ్రామీణ ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా



ఉండగా, అటవీ, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

### అందుబాటులో విరుగుడు మందు

పాము కాటుకు ఉపయోగించే విరుగుడు మందును అవసరమైన వైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. సెప్టెంబర్ 18 నాటికి జిల్లాల వారీగా మొత్తం 2,807 మోతాదులు నిల్వ ఉన్నాయి. విజయనగరంలో 1,391, నెల్లూరులో 364, కృష్ణాలో 267, పశ్చిమగోదావరిలో 260, కర్నూలులో 213 మోతాదులు ఉన్నాయి.

పాముకాటు బాధితులకు ఆసుపత్రికి చేరుకునేలోపే అవసరమైన అత్యవసర వైద్యం అందించేందుకు 2026 జనవరి నుంచి 108 అంబులెన్సుల్లో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో ఉంచారు. బాధితుడి పరిస్థితిని పరిశీలించి, నిర్దేశిత అత్యవసర వైద్య విధానాల ప్రకారం అవసరమైన వారికి అత్యవసర వైద్య సిబ్బంది మందును అందిస్తున్నారు. ఇప్పటివరకు 9 కేసుల్లో 108 సిబ్బంది విరుగుడు మందు అందించారు.

# విశాఖకు తాగునీటి ప్రణాళిక

### తాగు, పారిశ్రామిక నీటి అవసరాలపై సీఎం సమగ్ర సమీక్ష

### ఏలేరు కెనాల్ సామర్థ్యాన్ని 350 క్యూసెక్కులకు పెంచాలని సీఎం ఆదేశం

### వివరాలు వెల్లడించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విశాఖపట్నం, మహానాడు:** సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విశాఖపట్నం నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత రాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర ప్రణాళిక రూపొందించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విశాఖ భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణ, దీర్ఘకాలిక చర్యలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.

విశాఖ తాగునీటి అవసరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఇరిగేషన్, పురపాలక శాఖల ఉన్నతాధికారులు, కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుత నీటి వనరుల లభ్యత, నిల్వలు, పరిమితులు, ప్రత్యామ్నాయ మార్గాలు, పైప్‌లైన్లు, ఎత్తిపోతల ద్వారా నీటిని అందించే అవకాశాలపై సమగ్రంగా చర్చించినట్లు పేర్కొన్నారు.

కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఏలేరు నుంచి ప్రస్తుతం రోజుకు 300 క్యూసెక్కుల నీరు అందుతోందని మంత్రి తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లోనూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఏలేరు రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేయగలుగుతున్నామని చెప్పారు. ఏలేరులో ప్రస్తుతం 10.2 టీఎంసీల నీరు ఉండగా, అందులో 6.1 టీఎంసీలు డెడ్ స్టోరేజీగా ఉందన్నారు. 2027 జూన్ వరకు విశాఖకు రోజుకు 300 క్యూసెక్కుల నీటిని ప్రణాళికాబద్ధంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఏలేరు నుంచి కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వస్తున్న నీటిని 300 నుంచి 350 క్యూసెక్కులకు పెంచే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారని మంత్రి తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో ఏలేరు డెడ్ స్టోరేజీలోని నీటిని కూడా వినియోగించుకునేలా మోటార్లు, పంపులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించినట్లు చెప్పారు.

విశాఖకు మరో ముఖ్యమైన నీటి వనరైన మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ సామర్థ్యం 1.17 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 0.2 టీఎంసీల నీరు మాత్రమే ఉందని మంత్రి తెలిపారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి మేఘాద్రిగెడ్డకు 100 క్యూసెక్కుల నీటిని అందించే పైప్‌లైన్ పనులు ఇప్పటికే జరుగుతున్నాయని చెప్పారు. మొత్తం 10.5 కిలోమీటర్ల పైప్‌లైన్‌లో 9 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మరో 1.5 కిలోమీటర్ల పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

మిగిలిన పైప్‌లైన్ పనులతో పాటు మోటార్లు, పంపుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మేఘాద్రిగెడ్డకు నీరు అందించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైల్వే, విద్యుత్ క్రాసింగ్‌ల వద్ద ఉన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

తాటిపూడి రిజర్వాయర్ సామర్థ్యం 3.3 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 1.2 నుంచి 1.26 టీఎంసీల నీరు మాత్రమే ఉందని మంత్రి



తెలిపారు. తాటిపూడి నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు విజయనగరం సాగునీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారని చెప్పారు. తక్కువ నీటితో పంటలు సాగు చేసే విధానాలను అవలంబించాలని, సాగునీటి వినియోగాన్ని పర్యవేక్షించాలని విజయనగరం కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

విశాఖ తాగునీటి అవసరాల్లో కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి అన్నారు. స్థానిక వర్షాలపై ఆధారపడే రైవాడ, మేఘాద్రిగెడ్డ, తాటిపూడి రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వనరులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

భవిష్యత్తులో విశాఖ తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు శాశ్వత పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులపై కూడా ప్రభుత్వం దృష్టి పెడుతోందని మంత్రి తెలిపారు. గురుత్వాకర్షణ ద్వారా విశాఖకు నీటిని అందించే అవకాశాలను కూడా పరిశీలిస్తూ దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ఈ ఏడాది అత్యవసర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి విశాఖకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

సెప్టెంబరు 23న విశాఖ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇరిగేషన్, పురపాలక శాఖ అధికారులతో మరోసారి సమావేశమై విశాఖకు శాశ్వత తాగునీటి పరిష్కారంపై చర్చించనున్నట్లు తెలిపారు. విశాఖ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# ప్రజాపాలనలో ఆర్టీసీకి పునర్జీవం

### దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహానాడు:** గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగబోతున్నాయని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల చివరి గుర్తింపు ఎన్నికలు 2016 జూలై 19న జరిగాయని, ఆ తర్వాత ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోరాడిన అదే కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిందని అన్నారు. కార్మిక సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు కల్పించే ఎన్నికలు జరగకుండా గత ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని మంత్రి ఆరోపించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం కార్మిక సంఘాల గుర్తింపు ప్రక్రియను కొనసాగించకుండా కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నం



జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులను కూడా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

తాజాగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అక్టోబర్ 9న ఆర్టీసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.

కార్మిక సోదరులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

# పట్టాల పంపిణీతో పేదల ఆస్తికి భరోసా

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విశాఖపట్నం, మహానాడు:** పేదల భూమి, ఇంటికీ భరోసా కల్పించడమే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ఇవాళ ఒక గొప్ప పండుగ రోజని పేర్కొన్నారు. తాము నివసిస్తున్న భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాలు, కన్వేయన్స్ డీడ్లు అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా ఏర్పడుతుందన్నారు.

విశాఖపట్నం ఒక చిన్న మత్స్యకార గ్రామం నుంచి నేడు విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, గతంలో హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయడంలో చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారన్నారు. అదే తరహాలో విశాఖపట్నాన్ని కూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2014-19 మధ్య విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో విశాఖపట్నం ప్రజలకు సుమారు 63 వేల ఇళ్ల పట్టాలు అందించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులతో



పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్ – ట్రిపుల్ ఇంజిన్ గ్రోత్' లక్ష్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వం పనిచేస్తోందని గుర్తు చేశారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ రాష్ట్ర, ప్రాంత అభివృద్ధి కోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు.

# ఇది కాంగ్రెస్ చేతకానితనంతో వచ్చిన కరువు

### - ప్రకృతి తెచ్చిన కరువు కాదు..

### - రాష్ట్రాన్ని మళ్లీ డీజిల్ మోటార్ల కాలానికి తీసుకెళ్లిన దద్దమ్మ ప్రభుత్వం

### - సభలో కుట్రపూరితంగా ఎమ్మెల్యేల సస్పెన్షన్

### - మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, మహానాడు:** నిన్న శాసనసభలో రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి, విద్యుత్ కష్టాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రకృతి వైపరీత్యం ఎల్‌నినో వల్లే కరువు వచ్చిందని ప్రభుత్వం చేతులెత్తేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

మాజీ మంత్రి హరీశ్ రావు ఏమన్నారంటే...

రాష్ట్ర సాధనలో కేసీఆర్‌తో కలిసి పోరాడిన ఉద్యమకారుడిగా, 24 ఏళ్లుగా అసెంబ్లీలో ఉన్న సీనియర్ సభ్యుడిగా, రైతు బిడ్డగా నాకిది రాజకీయం కాదు.. బాధ్యత. ప్రజల ఇబ్బందుల మీద బాధ్యతతో మాట్లాడుతున్నా. నిన్న అసెంబ్లీలో జరిగిన చర్చ చూస్తే ఒక్కటే అర్థమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు. నీళ్లు, కరెంటు రెండు విషయాల్లోనూ తమ తప్పిదాలను ప్రకృతి ఎల్‌నినో పైన నెట్టి చేతులెత్తేయడం బాధ్యతారాహిత్యం.

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఈ ఏడాది తెలంగాణ 84 టీఎంసీలు వాడుకుందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు ఆడారు. 84 టీఎంసీలు వాడితే ఆ నీళ్లు ఎక్కడికి పోయాయి? ఏ రిజర్వాయర్ నింపారు? ఏ పొలాలకు ఇచ్చారు? శ్రీశైలం మీద మనకున్నది కల్వకుర్తి, పాలమూరు ఎత్తిపోతల పథకాలు మాత్రమే.

కేసీఆర్‌కి పేరు వస్తుందని పాలమూరు మోటార్లను మూడేళ్లుగా పండబెట్టారు. ఇక కల్వకుర్తిలో ఇప్పటివరకు ఎత్తింది కేవలం 8 టీఎంసీలు మాత్రమే. 8 టీఎంసీలు ఎత్తి, 84 టీఎంసీలు వాడుకున్నామని ఉత్తం కుమార్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు.

నదిలో నీళ్లు వచ్చినప్పుడు 2014 నుంచి 2017 వరకు బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ 31%, 35.8%, 45% దాకా నీటిని వాడుకుంటే.. 2024-25లో ఆంధ్రప్రదేశ్ 71.5% వాడుకుంది. తెలంగాణ వాడింది కేవలం 28.4%. ఇక ఈ ఏడాది (2025-26) అయితే మరీ ఘోరంగా కేవలం 25% మాత్రమే వాడుకున్నారు. మన వాటా 36% ఉంటే, దాన్ని కూడా వాడుకోలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్‌ది.

ఈ కరువు కాలంలో ఈ ఏడాది ఏపీ 83 టీఎంసీలు వాడుకుంటే, హైదరాబాద్ తాగునీటితో కలిపి తెలంగాణ వాడింది కేవలం 43 టీఎంసీలే. ఇది మీ వైఫల్యం కాదా? కల్వకుర్తి ఎత్తిపోతల కింద శ్రీశైలంలో నీళ్లున్నా ఐదు మోటార్లకు గాను ఒకటి, రెండే నడుపుతున్నారు. అది కూడా రోజుకు 10 గంటలే నడుపుతున్నారు.

కరెంట్ లేక మోటార్లు నడపక, కేసీఆర్ క్రియేట్ చేసిన 3 లక్షల 16 వేల ఎకరాల ఆయకట్టును ఆగం చేస్తున్నారు. నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, జూరాల కింద దాదాపు 3 లక్షల ఎకరాల పంట ఎండిపోయే ప్రమాదకర స్థితిలో ఉంది. కనీసం కర్ణాటకలోని మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగి ఆల్మట్టి నుంచి ఒక నెల రోజులు నీళ్లు తెప్పించి పంటలు కాపాడే సోయి మీకు లేదు.

సుందిల్ల, అన్నారంలో 100% కాంక్రీట్ 'వెరీ గుడ్, గుడ్, ఎక్సలెంట్' అని రిపోర్ట్ ఇచ్చారు. మేడిగడ్డలో కూడా కుంగిన బ్లాక్-7 మినహా, మిగతా ఆరు బ్లాకులు సేఫ్ అని తేల్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని నీళ్లు ఎత్తుకోవచ్చుని ఎన్‌డీఎస్‌ఏ హైకోర్టులో అఫిడవిట్ వేసింది. రిటైర్డ్ ఇంజనీర్లు కూడా మేడిగడ్డ గేట్లు తెరిచి ఉంచి ప్రవాహం ద్వారా నీళ్లు ఎత్తొచ్చని లేఖ రాశారు.

అయినా కూడా ఎందుకు మోటార్లు ఆన్ చేయడం లేదు. ప్రజల మీద ఎందుకంత పగ? రిటైర్డ్ ఇంజనీర్లు సలహా ఇస్తే బెల్టుతో కొడతా, జైల్లో పెడతా అని సీఎం రేవంత్ రెడ్డి బెదిరించడం ఆయన అహంకారానికి నిదర్శనం.. ఈ నిమిషానికి కూడా మేడిగడ్డ బ్యారేజ్ వద్ద 46,990 క్యూసెక్కుల ప్రవాహం, రోజుకు 4 టీఎంసీలకు పైగా వృథాగా పోతోంది.

బ్యారేజీ గేట్లు తెరిచి ఉన్నా నీటి మట్టం 96 మీటర్లు ఉంది. కన్నెపల్లి పంప్ హౌస్ నడవడానికి కావాల్సిన కనీస మట్టం ఎండీడీఎల్ 93.5 మీటర్లు ఉంటే చాలు.

అంటే ఇప్పుడే మోటార్లు ఆన్ చేసి రోజుకు 2 టీఎంసీలు ఎల్లంపల్లికి ఎత్తుకోవచ్చు. కానీ కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ కక్షతో నీళ్లు ఎత్తకుండా రైతుల ఉసురుపోసుకుంటున్నారు. దేవాదులలో 10 మోటార్లు ఉంటే నాలుగే నడిపారు. బీఆర్ఎస్ పోరాటం చేస్తే కానీ 9 మోటార్లు ఆన్ చేయలేదు.

దేవాదుల పంపులకు తక్కువ ప్రవాహంలోనూ నీళ్లు అందుతున్నాయంటే దానికి కారణం కేసీఆర్ కట్టిన సమ్మక్క బ్యారేజ్ కాదా? ఎల్లంపల్లిలో ఈసారి 37 టీఎంసీల ఫ్లడ్ వస్తే.. కేవలం 6 టీఎంసీలు మాత్రమే ఎత్తి, మిగతా నీళ్లంతా కిందకు వదిలేశారు. ప్యాకేజ్-8 వద్ద రౌండ్ ద క్లాక్ విద్యుత్ ఇచ్చి మోటార్లు నడిపి ఉంటే ఆ నీటిని ఒడిసిపట్టే అవకాశం ఉండేది.

ఇక కరెంటు విషయానికొస్తే.. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని పవర్ సర్ప్లస్ స్టేట్‌గా మార్చి మీ చేతికి ఇస్తే, దాన్ని మీరు సర్వనాశనం చేశారు. రైతులు డీజిల్ జనరేటర్లు పెట్టుకుని రోజుకు 1500 రూపాయలు ఖర్చు చేస్తూ పంటలు కాపాడుకునే దుస్థితి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్ లెక్కల ప్రకారమే.. 4000 మెగావాట్లు ఉత్పత్తి కావాల్సిన యాదాద్రి పవర్ ప్లాంట్‌లో బొగ్గు లేక కేవలం 1500 మెగావాట్లే ఉత్పత్తి అవుతోంది.

భద్రాద్రిలో బాయిలర్ ట్యూబ్ లీక్, ప్రొటెక్షన్ ఇష్యూస్ అని చెప్పి 540 మెగావాట్లు బంద్ పెట్టారు. కొత్తగూడెంలో 800 మెగావాట్లు బంద్ పెట్టారు. దాదాపు 3,300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని మీ వైఫల్యంతో నిలిపివేశారు. 40 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని నా మీద దాడి చేశారు కదా.. అంత స్టాక్ ఉన్నప్పుడు కరెంట్ ఉత్పత్తి ఎందుకు ఆగిపోయింది?

ఎల్‌నినో వస్తుందని ఆరు నెలల ముందే తెలిసినప్పుడు.. బొగ్గు నిల్వలు పెంచుకుని పవర్ ప్లాంట్లను ఎందుకు సిద్ధం చేసుకోలేదు? కరోనా అనే ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు కూడా కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చారు. రెండు పంటలకు రైతుబంధు ఇచ్చారు. ఇక్కడ కరెంట్ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉండి కూడా రైతులను కరెంట్ కోతలతో గోస పెడుతున్నారు.

ఈ వైఫల్యాలన్నింటినీ మేము అసెంబ్లీలో నిలదీస్తామనే భయంతోనే మా గొంతు నొక్కడానికి బీఆర్ఎస్ సభ్యులందరినీ ఏకపక్షంగా సస్పెండ్ చేశారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను నేను ఆన్ రికార్డు వెనక్కి తీసుకున్నా, విచారం వ్యక్తం చేసినా కూడా కుట్రపూరితంగా మమ్మల్ని బయటకు పంపారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. 38,500 కోట్ల కాళేశ్వరం లక్ష కోట్లు ఎట్లా అయిందని పదే పదే మాట్లాడుతున్నారు. ప్రాణహిత-చేవెళ్లలో 16 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే.. కాళేశ్వరంలో అది 37 లక్షలకు పెరిగింది. నీటి నిల్వ సామర్థ్యం 16 టీఎంసీల నుంచి 141 టీఎంసీలకు, వినియోగం 160 నుంచి 240 టీఎంసీలకు పెరిగింది.

పంపింగ్ సామర్థ్యం రోజుకు 1.8 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెరిగింది. నాడు ల్యాండ్ అక్విజిషన్‌కు ఎకరానికి 2 లక్షలు ఇస్తే, మేము 11 నుంచి 13 లక్షలు ఇచ్చాం. అందుకే అంచనాలు పెరిగాయి. కానీ సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో కడుతున్న కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ పరిస్థితి ఏంటి? ఫస్ట్ జీవో 69 ప్రకారం దాని అంచనా 1450 కోట్లు.

కానీ పనులు ఏమాత్రం జరగకముందే మొదటి రివిజన్‌లో 2945 కోట్లు, రెండో రివిజన్‌లో 4725 కోట్లు, థర్డ్ రివిజన్‌లో ఏకంగా 6825 కోట్లకు పెంచారు. అంటే లక్ష ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు అంచనాలను పని మొదలుకాకముందే ఐదు రెట్లు ఎందుకు పెంచారో ఉత్తం కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలి.

బురద రాజకీయాలు మాని పరిపాలన మీద, ప్రజలకు కరెంటు, నీళ్లు ఇవ్వడం మీద దృష్టి పెట్టండి. బేషజాలు పక్కనపెట్టి కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి గోదావరి నీళ్లు ఎత్తండి.. యాదాద్రి, భద్రాద్రిలలో విద్యుత్ ఉత్పత్తి స్టార్ట్ చేసి రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.



www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం సెప్టెంబర్ 20, 2026






# రాజధానిలో క్రికెట్ సందడి

**మంగళగిరిలో మొదలైన మహిళల టీ-20 క్రికెట్**

**ఏసీఏ క్రికెట్ స్టేడియంలో డబ్ల్యూఏపీఎల్‌ను ప్రారంభించిన నారా బ్రాహ్మణి**

**డబ్ల్యూఏపీఎల్‌కు బ్రాండ్ అంబాసిడర్ గా మిథాలీ రాజ్**

**డబ్ల్యూఏపీఎల్ ట్రోఫీని ఆవిష్కరించిన నారా బ్రాహ్మణి, మిథాలీ రాజ్**

**మంగళగిరి, మహానాడు:**

మహిళా యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసి, వారిని ఉమెన్ ప్రీమియర్ లీగ్, భారత మహిళా క్రికెట్ జట్టు వైపు నడిపించడమే లక్ష్యంగా








ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) తలపెట్టిన మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ టీ-20 క్రికెట్ తొలి సీజన్ ప్రారంభమైంది. మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఉమెన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-1 ప్రారంభోత్సవ వేడుకలకు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా



హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా స్టేడియం ప్రాంగణానికి చేరుకున్న నారా బ్రాహ్మణికి ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, రాజ్యసభ ఎంపీ, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు ఘనస్వాగతం పలికారు. అనంతరం డబ్ల్యూఏపీఎల్ ను ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్ తో కలిసి ట్రోఫీని ఆవిష్కరించారు.



## మహిళా క్రికెటర్లకు ఇదో మంచి అవకాశం

ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ.. ఉమెన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్స వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మహిళా క్రికెటర్లకు ఇదో అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు వీరంతా రోల్ మోడల్స్ గా నిలుస్తారని చెప్పారు. ప్రతిభ ఉండి అవకాశం వస్తే మహిళా క్రీడాకారిణులు అద్భుతంగా రాణిస్తారని తెలిపారు. మంగళగిరి వేదికగా యువ మహిళా క్రికెటర్లకు అవకాశం కల్పించిన ఏసీఏ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## ఏసీఏ క్రికెట్ స్టేడియంలో 7 రోజులు 13 మ్యాచ్‌లు

భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్ డబ్ల్యూఏపీఎల్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. ఫ్రాంచైజీ విధానంలో రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న డబ్ల్యూఏపీఎల్ టీ-20 క్రికెట్ పోటీల్లో నాలుగు జట్లు రాయలసీమ జెన్ స్టార్స్, గోదావరి ఈగల్స్, అమరావతి ఈ-ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ తలపడనున్నాయి. మంగళగిరిలోని



ఏసీఏ క్రికెట్ స్టేడియంలో 7 రోజుల పాటు 13 మ్యాచ్ లు జరగనున్నాయి.

శనివారం మధ్యాహ్నం రాయలసీమ జెన్ స్టార్స్, గోదావరి ఈగల్స్ మధ్య ప్రారంభ మ్యాచ్ జరిగింది. సాయంత్రం అమరావతి ఈ-ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ మధ్య రెండో మ్యాచ్ జరిగింది. డబ్ల్యూఏపీఎల్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా బ్రాహ్మణికి నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ మెంబర్ డి.విష్ణుతేజ, ఏసీఏ క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ కల్యాణ్ కృష్ణ, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ వైఎస్ రంగనాథ్ పాల్గొన్నారు.

# యువ న్యాయవాదులు జాతీయవాద దృక్పథంతో ముందుకు సాగాలి

**బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ**

**విజయవాడ, మహానాడు:** యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవడంతో పాటు సామాజిక బాధ్యత, జాతీయవాద దృక్పథంతో ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ సూచించారు. బీజేపీ న్యాయవాదుల విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యువ న్యాయవాదుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

న్యాయవాద వృత్తి కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కాకుండా సమాజంలో న్యాయం, రాజ్యాంగ విలువలు, ప్రజా హక్కుల పరిరక్షణకు ఉపయోగపడాలని మధుకర్ జీ అన్నారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుకోవడంతో పాటు సమాజం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని యువ న్యాయవాదులకు సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవిత ప్రస్థానాన్ని వివరిస్తూ ఆయన ఒక కర్మయోగిగా దేశ సేవకు అంకితమై పనిచేస్తున్నారని మధుకర్ జీ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక నిర్ణయాల గురించి యువ న్యాయవాదులకు వివరించారు. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాలను ప్రస్తావించారు.

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవిత విశేషాలను కూడా వివరించారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలు, జాతీయ ప్రయోజనాల కోసం చూపిన నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ యువ న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకుంటూ జాతీయవాద దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. న్యాయ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ సమాజానికి





మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, అధికార ప్రతినిధి షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో పోలీసు నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన ఎమ్మెల్యేలు వినతి**

**హైదరాబాద్ మహానాడు:**

గిరిజన ప్రాంతాల్లో స్థానిక యువతకు పోలీసు ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో పాటు పలువురు గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆయా ప్రాంతాల భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో పోలీసు ఉద్యోగం స్థానిక యువతకు భవిష్యత్తుపై భరోసా, కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతోపాటు సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. స్థానిక యువత పోలీసు శాఖలో భాగస్వాములైతే ఆయా ప్రాంతాల పరిస్థితులపై అవగాహనతో పనిచేసే అవకాశం ఉంటుందని, ప్రజలకు--పోలీసులకు మధ్య మరింత విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు.

గతంలో గిరిజన ప్రాంతాల యువత ఎదుర్కొన్న ఉద్యోగ అవకాశాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని 75 శాతం రిజర్వేషన్ అమలుకు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, గిరిజన యువతకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసం ఉందని మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు.



# గణనాథుడికి ప్రత్యేక పూజలు

- బీఆర్ఎస్ మాడ్యులర్ ఇండస్ట్రీస్‌లో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బోడేపూడి వెంకట సుబ్బారావు
- ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థన

**గుంటూరు, మహానాడు:** గుంటూరు ఆటోనగర్‌లోని బీఆర్ఎస్ మాడ్యులర్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు బోడేపూడి వెంకట సుబ్బారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బోడేపూడి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యాలు ప్రసాదించాలని గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త గోరంట్ల సాంబశివరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, గుంటూరు జిల్లా కాపు నాడు



అధ్యక్షులు చలవాది రాంబాబు, గుంటూరు జిల్లా బోయ సంఘం అధ్యక్షులు ఇరపాని హనుమంతరావు, సామినేని శ్రీనివాసరావు, తెనీగా సాంబశివరావు, మహానాడు మీడియా కోఆర్డినేటర్ వాసిరెడ్డి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

**ఈనెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలి**

**దాదాపు 9 వేల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్, మహానాడు:**

గత ప్రభుత్వం మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ప్రారంభించి వదిలేసిన ఇళ్లను మేమెందుకు పూర్తిచేయాలన్న భేషజాలకు పోకుండా ఒక్క క్యూర్ పరిధిలోని 26 ప్రాంతాల్లో 21 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేశామని ప్రకటించారు.

శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయం నుంచి రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, వాటర్ వర్క్స్, విద్యుత్ అధికారులతో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్‌తో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఈనెల 30వ తేదీలోగా యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆన్‌లైన్ పోర్టల్‌లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. 2బిహెచ్‌కే ఇళ్లు ఉన్న



ప్రాంతానికి 5 నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారినే ఎంపిక చేయాలని సూచించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వాటర్ వర్క్స్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకొని వచ్చే నెలాఖరులోగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. క్యూర్ పరిధిలో ఇంటిస్థలాలు ఉండి అర్హులైన దాదాపు 9 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

ఇన్‌ఛార్జి మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక, మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులకు సూచించారు.

# సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు

**సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

**పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 45 రోజుల గడువు**

**జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో త్రిసభ్య కమిటీల ఏర్పాటు**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:** సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో జారీ చేసిన జి. ఓ. నె. 76, పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గౌరవ హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.

దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధనలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఒంగోలు మెగా సెగ్రిగేషన్ డ్రైవ్

**ఒంగోలు మహానాడు:** ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 150 సంవత్సరాల వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'మెగా సెగ్రిగేషన్ డ్రైవ్' వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ రీజియన్, ఇండియా జాయింట్ సెక్రటరీ డా. ఉల్లాజి ఎలియజార్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య సర్టిఫికెట్ అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచరిత, ఓడా చైర్మన్ షేక్ రియాజ్, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ సీతారామయ్య, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# నిర్మాత సి.కళ్యాణ్‌పై పోలీసులకు ఫిర్యాదు

**చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరిన ప్లాట్ యజమానులు**

**హైదరాబాద్, మహానాడు:** సినీ నిర్మాత సి.కళ్యాణ్‌పై మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు అందింది. మాదాపూర్ సున్నం చెరువు ప్రాంతంలో తమకు చెందిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సియాట్ సొసైటీ అధ్యక్షుడు శ్యామ్‌సింగ్, ప్లాట్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుట్టల బేగంపేటలోని సర్వే నంబర్లు 12, 12ఏ, 13లో తమ ప్లాట్లు ఉన్నాయని యజమానులు పేర్కొన్నారు. గురువారం ఉదయం సినీ నిర్మాత సి.కళ్యాణ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు తమ ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశించి బ్లూ షీట్లు ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్లాట్లలోకి వెళ్లకుండా అడ్డుకునే విధంగా అక్రమంగా షీట్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు.

గతంలోనూ తమ ప్లాట్లను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించారని, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు తమ జోలికి రాకుండా ఉన్నారని ప్లాట్ యజమానులు తెలిపారు. తాజాగా సి.కళ్యాణ్, ప్రకాష్ ధారక్, ప్రేమలత తమ ప్లాట్లను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీసులను కోరినట్లు తెలిపారు.

# రూ.53 లక్షలతో నిర్మించిన ఎంఈఓ కార్యాలయం ప్రారంభం

**వినుకొండ మహానాడు:**

వినుకొండ పట్టణం 28వ వార్డు ఓబయ్య కాలనీలో రూ.53 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎంఈఓ కార్యాలయ భవనాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి వెళ్లిన ఆయన ప్రతి గదిని పరిశీలించి మౌలిక వసతులను స్వయంగా పరిశీలించారు.

కార్యక్రమంలో నాయకులు, విద్యాశాఖ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
# మహానాడు®
Mahanaadu Media
6
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం సెప్టెంబర్ 20, 2026



























విశాఖపట్నంలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. వేదికపై లబ్దిదారు మహిళలకు పట్టాలు అందించి వారితో ఫొటో దిగిన సీఎం చంద్రబాబు. 28,445 కుటుంబాలు నివసించే ఇళ్లపై హక్కులు కల్పిస్తూ పట్టాలు మంజూరు సీఎం. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, డోలా బాలవీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎంపీ భరత్, జిల్లా ఎమ్మెల్యేలు.












# విశాఖ ఆర్‌కే బీచ్‌లో సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు



- సముద్ర వ్యర్థాలను సేకరించే పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులతో ముఖాముఖి
- సముద్రగర్భంలోని వ్యర్థాలను సేకరించే విధానంపై స్కూబా డైవర్లతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్
- సముద్రంలోని వ్యర్థాల సేకరణతో అదనపు ఆదాయం వస్తోందని సీఎంకు వివరించిన మత్స్యకారులు
- ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ పైలట్ సైట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సాగర తీరాన మురిమిక్చర్ రుచిని ఆస్వాదించిన ముఖ్యమంత్రి
- విశాఖ పర్యటనలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి







**విశాఖపట్నం:** ఆర్‌కే బీచ్‌లో నిర్వహిస్తోన్న సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఆర్కే బీచ్ సందర్శించారు. అక్కడ జరుగుతోన్న సాగర తీర స్వచ్ఛత కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్న మత్స్యకారులు, పారిశుద్ధ్య కార్మికులు, స్కూబా డైవర్లతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. బీచ్ శుభ్రత, సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, సముద్రగర్భంలోని వ్యర్థాల తొలగింపు తదితర కార్యక్రమాలను పరిశీలించి... వాటిలో భాగస్వాములైన వారి అనుభవాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ముందుగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి బీచ్ శుభ్రతలో పాల్గొన్న సీఎం... తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వారు చేపడుతున్న విధానాలను పరిశీలించారు. అనంతరం మత్స్యకారులతో మాట్లాడి.. చేపల వేటతో పాటు సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు.

ప్రత్యేక వలలతో చేపల వేట సమయంలోనే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్‌కు తరలిస్తున్నామని మత్స్యకారులు సీఎంకు వివరించారు. సేకరించిన వ్యర్థాలను డిజిటల్ తూకంపై బరువు కొలుస్తున్నామని... దాని ఆధారంగా ప్రోత్సాహకం అందుతోం దని.. ఇది తమకు అదనపు ఆదాయమని మత్స్యకారులు ముఖ్యమంత్రికి తెలిపారు.



ఈ కార్యక్రమం ద్వారా 1,200 టన్నుల సముద్ర ప్లాస్టిక్‌ను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. సముద్రంలో ప్లాస్టిక్ సేకరించి డిజిటల్ తూకం వేసే విధానాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి... వ్యర్థాల సేకరణ ద్వారా వచ్చే ప్రోత్సాహాన్ని మత్స్యకారులకు అందించారు.

**సాగర తీరంలోనూ... సముద్ర గర్భంలోనూ స్వచ్ఛత కార్యక్రమాలు...**

మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం అక్కడే ఉన్న స్కూబా డైవర్లతో సీఎం మాట్లాడారు. సముద్ర గర్భంలో రాళ్ల మధ్య, తీరానికి సమీప ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, పాడైన చేపల వలలు, సీసాలు, ప్యాకేజింగ్ వ్యర్థాలను తొలగిస్తున్న విధానాన్ని స్కూబా డైవర్లు సీఎంకు వివరించారు.

మత్స్యకారుల పడవలతో కలిసి ఉపరితలంతోపాటు సముద్రగర్భంలోనూ వ్యర్థాలను సేకరిస్తున్నామని తెలిపారు. నీటిలోపల నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలను సీఎంకు చూపించారు. అనంతరం జీవీఎంసీ ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలను సీఎం సందర్శించారు. మురుగు కాల్వలు, మ్యాన్‌హోళ్ల శుభ్రతకు వినియోగించే సీవరేజ్ రోబోలను పరిశీలించారు.

మెషిన్ల సాయంతో పారిశుద్ధ్య కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ పరికరాలను వినియోగిస్తున్నట్లు అధికారులు వివరించారు. విశాఖలో సముద్ర, తీర ప్రాంతాల శుభ్రతకు జీవీఎంసీ చేపడుతున్న ఇతర కార్యక్రమాలకు సంబంధించిన వీడియో ప్రజెంటేషన్ ను సీఎం తిలకించారు.

ఈ సందర్భంగా బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రపీస్ ప్రతినిధులు సీఎంను కలిసి సాగర స్వచ్ఛత ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. జీవీఎంసీ ప్రాజెక్టుకు లభించిన గ్లోబల్ గుర్తింపు, ప్రాజెక్టు లక్ష్యాలను వివరించారు. పెదజాలరిపేటలో సుమారు 185 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఓషన్ ప్లాస్టిక్ రికవరీ సెంటర్ పైలట్ సైట్‌ను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు.

## ఒంటరి మహిళకు పెన్షన్ ఇవ్వాలని సీఎం ఆదేశం

ఇదే సందర్భంలో ఆర్‌కే బీచ్‌లో మురిమిక్చర్ విక్రయిస్తున్న ఓ మహిళను సీఎం చంద్రబాబు పలకరించారు. ఆమె వ్యాపారం, జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. మురిమిక్చర్‌ను రుచి చూసిన సీఎం... ఆమె ఒంటరి మహిళ అని తెలుసుకుని, ఆమెకు పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

7

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం సెప్టెంబర్ 20, 2026

# కేటీఆర్, హరీశ్ రావు డైవర్షన్ డ్రామాలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, మహానాడు:** కల్వకుంట్ల కుటుంబం భూబండారం బయటపడటంతో కేటీఆర్, హరీశ్ రావు డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మా సీఎం రేవంత్ రెడ్డి బయటపెట్టిన భూములపై సమాధానం చెప్పలేక నీళ్ల అంశాన్ని తీసుకువచ్చి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎల్ నినో ప్రభావం ప్రపంచం అంతా ఉంది. ఈసారి ఎల్ నినో వల్ల కరువు వస్తుందని ముందుగానే ప్రభుత్వం స్పష్టం చేసింది. వర్షాలు సరిగ్గా లేకపోవడంతో ప్రాజెక్టులు సరిగ్గా నిండలేదు.

ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులకు ప్రభుత్వం సూచించింది. ప్రస్తుతం ఉన్న పంటల కోసం సరిపడినంత విద్యుత్‌ను ఇవ్వడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తోంది. విద్యుత్ ఉత్పత్తి లేకపోయినా అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసి రైతులకు అందిస్తోంది.

కష్టకాలంలో రైతులకు ధైర్యం చెప్పాల్సింది పోయి, తమ రాజకీయాల కోసం ఆత్మస్థైర్యం దెబ్బతినేలా కేటీఆర్, హరీశ్ రావు మాట్లాడుతున్నారు. రైతులను ఆందోళనకు గురిచేసి రాక్షసానందాన్ని పొందుతున్నారు. కాంగ్రెస్ కరువు తీసుకువచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసిన కేసీఆర్ తెచ్చిన కరువు అని మేం కూడా అనగలం.

లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మించకుండా తుమ్మిడిహట్టి నిర్మిస్తే ఈ రోజు కరువు వచ్చేది కాదు. ముమ్మాటికీ కేసీఆర్ అవినీతి వల్ల, హరీశ్ రావు అక్రమాల వల్ల వచ్చిన కరువు ఇది. రైతులు కల్వకుంట్ల కుటుంబం తెచ్చిన కరువుపై ఆలోచించాలి. రైతులను రెచ్చగొట్టి రాజకీయంగా బతకాలన్న ప్రయత్నాలు ఆపాలి. కష్టకాలంలో రైతులకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి, వారిలో మనోధైర్యం నింపాలి.

# మతమార్పిడులపై జగన్ నోరు మెదపరేం

**- ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి**



**అమరావతి, మహానాడు:** నాలుగు తరాలుగా వైఎస్ కుటుంబంతో ఉన్న విజయసాయిరెడ్డి, జగన్ మతమార్పిడులు ప్రోత్సహించినట్టుగా ఆరోపణలు చేస్తూ ఉంటే, మతమార్పిడులు చేశారా లేదా అని జగన్ కానీ, వాళ్ల నాయకులు కానీ నోరు మెదపడం లేదని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్, ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి ఆరోపించారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల క్రైస్తవ సమాజానికి తీవ్రమైన అవమానం, నష్టం జరుగుతుంది. క్రైస్తవ సమాజం తరఫున మాట్లాడితే హిందూ ఓట్లు పోతాయని, క్రైస్తవ సమాజ పక్షంగా వాయిస్ ఇవ్వని, భయపడే జగన్మోహన్ రెడ్డి వైపు కానీ, వాళ్ల పార్టీ వైపు గాని క్రైస్తవ సమాజం ఎందుకు ఉండాలో క్రైస్తవ సమాజం ఆలోచించాలి.

విజయసాయిరెడ్డి, మతమార్పిడుల గురించి మాట్లాడినది ఒక విధముగా సత్యం. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో, పదవుల కోసంను క్రైస్తవేతరులకు మతం మార్చి కట్ట మతమార్పిడి జరిగింది అన్నది వాస్తవం. క్రైస్తవులకు ఉన్న కోఆప్టెడ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్స్ వంటి పదవులబెట్టారు. ఈ విషయాన్ని ఆనాటి వైసీపీ ప్రభుత్వానికి, వైసీపీ నాయకులకు క్రైస్తవ సమాజం చెప్పినా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వం యొక్క నిధుల కోసం, క్రైస్తవులుగా మారిన వారిని కూడా షెడ్యూల్డ్ కులాల వారీగా చూపించారు.

నిజముగా బైబిల్ ఫాలో అయ్యే పాస్టర్స్ ఎవరు బలవంతపు మతమార్పిడులు చేయరు. ఏసుప్రభువు గురించిన శుభవార్త మాత్రమే చెప్పవలసి ఉంటుంది గానీ, భార్యని గాని, కుటుంబ సభ్యులను గాని, పిల్లలను గాని బలవంతంగా మతం మార్చడాన్ని బైబిల్ అనుమతించదు.

క్రైస్తవ సమాజానికి మేలు చేయలేదు గాని, ఓటు కోసం, అక్రమాల కోసం క్రైస్తవ సమాజాన్ని, క్రైస్తవ ఆఫీసర్స్‌ని, క్రైస్తవ నాయకులను వాడుకుని ఇరికించేశారు. వాళ్లలో చాలామంది జైలు పాలు అయ్యారు. సుమారు 12 వేల ఎయిడెడ్ స్కూల్స్ క్లోజ్ చేశారు. పాస్టర్స్ ఒకసారి మ్యారేజ్ లైసెన్స్ తీసుకుంటే, జీవితకాలం ఉండేదాన్ని మూడు సంవత్సరాల కాలవ్యవధికి కుదించారు. క్రిస్టియన్ కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు. ఒక్క ఎమ్మెల్సీ గాని, రాజ్యసభ ఎంపీ నామినేటెడ్ పోస్టులను క్రైస్తవులకు కేటాయించలేదు. చర్చిల మీద గాని, క్రైస్తవుల మీద గాని జరిగిన దాడుల మీద విచారణ జరిపించి, న్యాయం చేయలేదు. క్రైస్తవ సమాజం జగన్‌మోహన్ రెడ్డిని, వారి నాయకులను నిలదీయాలి.

ప్రభుత్వం నిష్పక్షపాతంగా బలవంతపు మతమార్పిడుల మీద విచారణ చేసి, నిజమని తేలితే జగన్మోహన్ రెడ్డి, వారి నాయకుల మీద కేసులు పెట్టాలి. అలాగే క్రైస్తవ్యం పెరుగుతుందని ఎవరైనా అక్కసుతో క్రైస్తవ సమాజం మీద దాడి చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలి అని జోసెఫ్ కోరారు. ఎందుకంటే కులాలు, మతాల సమస్యలు చాలా సున్నితమైనవి, శాంతి భద్రతలకు సంబంధించినవి కనుక, రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల మీద ప్రభావం ఉంటుంది.

బైబిల్ ప్రకారం ఎవరు నాయకులుగా ఎన్నికైతే వారి కొరకు మేము నిరంతరం ప్రార్థించాలి. ఎవరు క్రైస్తవ సమాజానికి మేలు చేస్తే వారి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్రంలో అన్ని వర్గాలతో సమానంగా క్రైస్తవులకు న్యాయం చేస్తే, తప్పకుండా కూటమి ప్రభుత్వం పట్ల రాష్ట్ర క్రైస్తవ సమాజం కృతజ్ఞత కలిగి ఉంటుంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి మేలు చేసింది.

కానీ క్రైస్తవ సమాజానికి ఉన్న కొద్ది నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ ఇంకా భర్తీ చేయలేదు. అలాగే స్థానిక సంస్థలలో క్రైస్తవ మైనారిటీలకు ఉన్న కోఆప్టెడ్ నామినేటెడ్ పోస్టులు క్రైస్తవులకే ఇవ్వాలని జోసెఫ్ సూచించారు.

# దానం అనర్హత తీర్పు రాజ్యాంగ విజయం

**- ఫిరాయింపుల రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బండారం బట్టబయలు**

**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి**




**హైదరాబాద్,మహానాడు:** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విజయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. బరితెగించి చట్టాన్ని ఉల్లంఘించడం, పార్లమెంటు ఆమోదించిన చట్టాలను గౌరవించకపోవడం, రాజకీయ అవసరాల కోసం వాటిని దుర్వినియోగం చేయడం ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు హితవు పలికారు. దానం నాగేందర్ అనర్హతకు సంబంధించిన తీర్పుపై తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా, ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి నాయకులను పార్టీలు మార్పించడం గత కొన్నేళ్లుగా పరిపాటిగా మారిందని కిషన్‌రెడ్డి అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ తరఫున వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహించారని, ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు కేసీఆర్ కూడా అదే పద్ధతిని కొనసాగించారని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండానే బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే అడుగుజాడల్లో నడుస్తోందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై పార్టీ మారిన దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ భాజపా తరఫున రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించామని కిషన్‌రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన అంశాలను న్యాయస్థానం పరిశీలించిందని చెప్పారు. స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నాగేందర్ సభ్యత్వానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు అత్యంత సమంజసమైనదని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించే, చట్టాన్ని బలోపేతం చేసే ఈ తీర్పును తెలంగాణ ప్రజలు స్వాగతించాలని ఆయన అన్నారు. ఢిల్లీ వేదికగా రాజ్యాంగ పుస్తకం పట్టుకుని 'సంవిధాన్ బచావో' అంటూ మాట్లాడే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీరు బూటకమని విమర్శించారు. అసెంబ్లీ రికార్డుల ప్రకారం దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న విషయం తెలిసినా కాంగ్రెస్ హైకమాండ్ ఆయనకు లోక్‌సభ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చిందో రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుపై రాహుల్‌గాంధీ స్పందన ఏమిటో వెల్లడించాలని కోరారు.

గతంలో సీపీఐ, బీఎస్పీ సహా అనేక పార్టీలను చీల్చిన చరిత్ర కాంగ్రెస్‌దేనని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అధికార దుర్వినియోగం, అవినీతి విషయంలో తేడా లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్ అనేక దుకాణాలు తెరిచారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా అనేక దుకాణాలు తెరిచి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

తెలంగాణ ఎందుకోసం సాధించుకున్నామని ప్రశ్నించారు. విచ్చలవిడిగా అప్పులు చేయడానికా, ప్రభుత్వ భూములు విక్రయించడానికా, మద్యం వ్యాపారాన్ని పెంచడానికా, భూములు ఆక్రమించుకోవడానికా, కుటుంబ పాలన కోసం తెలంగాణ సాధించుకున్నామా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను విస్మరించేందుకా అని నిలదీశారు.

తెలంగాణ ఉద్యమంలో 1,200 మంది బలిదానాలు చేసుకున్నది స్వార్థపూరిత, అక్రమ పాలన కోసం కాదని, నాలుగు కోట్ల ప్రజల ఆశలను వమ్ము చేసేందుకూ కాదని అన్నారు. అసెంబ్లీ ముందు ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి గతంలో అనేక అవినీతి ఆరోపణలు చేసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

**కాళేశ్వరంపై ఎందుకు చర్యలు లేవు?**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. లక్ష కోట్ల రూపాయలు గోదావరిలో పోశారని చెబుతున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, పోలీసు వ్యవస్థ కూడా చేతిలో ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ పూర్తిగా అధ్వానంగా మారిందని ఆరోపించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి ఇస్తామని, దళిత కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి అందిస్తామని, హైదరాబాద్‌ను లండన్ తరహాలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు.

కేసీఆర్ హయాంలో విపరీతంగా అప్పులు చేశారని, గ్రామాల్లో మద్యం విస్తరించిందని, ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు మద్యం ద్వారా ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ప్రభుత్వ భూముల వేలం, ధరణి వ్యవహారంలో రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, హైదరాబాద్‌లో భూదందాలకు సంబంధించిన ఆరోపణలను ప్రస్తావించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ విధానాలనే అనుసరిస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ, ఎస్‌బీఐ, హౌసింగ్ బోర్డు, పార్కులు, కాలనీల్లోని షాపుల స్థలాలను సైతం విక్రయిస్తున్నారని ఆరోపించారు. కృత్రిమంగా భూముల ధరలను పెంచి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎలా హైప్ సృష్టించిందో, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు.

ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తర్వాత తెలంగాణ, భావితరాల భవిష్యత్తు గురించి పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం భూములను కాపాడాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరించకూడదన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌ను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేశారని విమర్శించారు. ప్రజల అవసరాల కోసం కొన్ని ఖాళీ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. అధికార దాహంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు అలవాటుగా మారిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు పెద్దగా తేడా లేదన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబం, ప్రస్తుతం నెహ్రూ కుటుంబం.. అంతే తేడా అని వ్యాఖ్యానించారు. రెండు పార్టీలూ కుటుంబ పార్టీలేనని, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ చట్టాలకు తూట్లు పొడుస్తున్నాయని ఆరోపించారు.

ఎవరికి ఓటు వేసి గెలిపించారో, అదే ప్రజలు తమ తీర్పుతో నాయకులను ఎక్కడికి పంపాలో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని అన్నారు. తెలంగాణ ప్రజలు, విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు రాష్ట్ర సాధన సమయంలో ఏం కోరుకున్నారో, ఏ ఆశయాలతో పోరాటం చేశారో, ఏం సాధించాలని భావించారో మరోసారి ఆలోచించాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు దక్కిందేమిటన్న అంశాన్ని లోతుగా పరిశీలించాలని కోరారు.

# డీఎస్సీపై జగన్ కుట్రలు

**ఏపీపీఎస్సీ కుంభకోణంపై జగన్ వివరణ ఇవ్వాలి**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్**



**మంగళగిరి, మహానాడు:** వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.150 కోట్ల ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామకాల కుంభకోణాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు డీఎస్సీ ప్రక్రియపై నిరాధారమైన కథనాలు అల్లుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ విచారణలో ఏపీపీఎస్సీ కుంభకోణానికి సంబంధించి ఆస్తకర విషయాలు బయటపడ్డాయని తెలిపారు.

డీఎస్పీ, ఆర్‌డీఓ, డిప్యూటీ కలెక్టర్ వంటి ఉన్నత పోస్టులను వేలం వేసి రూ. 150 కోట్లు దోచుకున్నారని, 736 మంది అభ్యర్థుల సమాధాన పత్రాలను పరిశీలిస్తే ఏకంగా 718 ఓఎంఆర్ షీట్లలో తారుమారు, ఓవర్‌రైటింగ్ జరిగినట్లు ఫోరెన్సిక్ తనిఖీల్లో తేలిందన్నారు. ప్రభుత్వ స్ట్రాంగ్‌రూమ్‌లో ఉండాల్సిన జవాబు పత్రాలను 84 రోజుల పాటు 'హాయిల్యాండ్' అనే ప్రైవేట్ హోటల్‌లో ఉంచి డ్రైవర్లు, ఇంటి పనివారు, ఎలక్ట్రీషియన్లతో మూల్యాంకనం చేశారని ఆరోపించారు.

ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమ నియామకులను నాన్-ఫోకల్ పోస్టులు చేయాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను మంత్రి శ్రీ నారా లోకేష్ పూర్తి పారదర్శకతతో పూర్తి చేశారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలన్నింటికీ ఇప్పటికే ఆధారాలతో సహా సమాధానం ఇచ్చామని, కోర్టులు కూడా ఈ ప్రక్రియ పారదర్శకతను ధృవీకరించాయని అన్నారు. బ్రిడ్జ్ స్పోర్ట్స్ కోటా కింద ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని, స్పోర్ట్స్ వెరిఫికేషన్‌కు సంబంధించి ఆడియో క్లిప్ రాగానే 'శాప్' అధికారులు పోలీసు ఫిర్యాదు నమోదు చేశారని వివరించారు.

అలాగే జాతీయ పతక విజేత దుర్గయ్య నిబంధనల ప్రకారం అవసరమైన వెరిఫికేషన్ సర్టిఫికేట్లు సమర్పించనందునే నియామకం నిలిచిపోయిందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుని ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయిన వైసీపీ, ఇప్పటికైనా డైవర్షన్ నాటకాలు స్వస్తి పలికి కోర్టు పర్యవేక్షణలో బయటపడిన గ్రూప్-1 కుంభకోణంపై జగన్మోహన్ రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# శిల్పారామంలో పూంపుహార్ "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో"

**- ప్రారంభించిన తమిళనాడు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా**



**హైదరాబాద్, మహానాడు:** తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" ప్రారంభమైంది. ఈ ఎక్స్‌పోను తమిళనాడు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి, తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ హాజరయ్యారు.

తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో ఈ నెల 19 నుంచి 23 వరకు శిల్పారామంలో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" జరుగుతుంది. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు, చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.

# విశాఖ ప్రజల దాహం తీర్చలేని ప్రభుత్వం ఎందుకు?

**- గుక్కెడు మంచి నీళ్ల కోసం విశాఖ వాసులు అలమటిస్తున్నారు**

**- నీటి సమస్యను పక్కనపెట్టి ప్రతిపక్షంపై రాజకీయ విమర్శలా?**

**- స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తుపై ప్రభుత్వం తక్షణం స్పష్టత ఇవ్వాలి**

**- విశాఖ భూములను బినామీ కంపెనీలకు కట్టబెడుతున్నారు**

**- అమరావతి రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం చంద్రబాబు కుట్ర**

**- విశాఖలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



**విశాఖపట్నం:** విశాఖపట్నం ప్రజలు తీవ్ర నీటి కొరతతో అల్లాడుతున్న పరిస్థితుల్లో ఉంటే నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సమస్యపై స్పందించకుండా రాజకీయ విమర్శలకే వేదికను ఉపయోగించుకున్నారని వైఎస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆక్షేపించారు.

విశాఖలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేదల ఇళ్ల పట్టాల రెగ్యులరైజేషన్, గృహ నిర్మాణానికి చేపట్టిన కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటోందని వెల్లడించారు. స్టీల్‌ప్లాంట్ కార్మికుల జీతాలు, ఉద్యోగుల తొలగింపులు, ప్లాంట్ భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

నగరంలో మూడు, నాలుగు రోజులకోసారి నీరు వచ్చే పరిస్థితి ఉందని, ట్యాంకర్ల ద్వారా కూడా నీరు దొరకడం లేదని ప్రచార కార్యక్రమాలను, రాజకీయ విమర్శలు పక్కనపెట్టి తక్షణమే విశాఖ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం విశాఖ అభివృద్ధిని అడ్డుకునేలా విలువైన భూములను అనామక కంపెనీలకు కట్టబెడుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి విశాఖపట్నానికి వచ్చినప్పుడు నగర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై మాట్లాడతారని ఆశించాం. కానీ విశాఖలో నీటి సమస్య ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలుసు. మూడు రోజుల నుంచి నాలుగు రోజులకోసారి నీరు వచ్చే పరిస్థితి ఉంది. కనీసం ట్యాంకర్ల ద్వారా నీరు కొనుక్కుందామన్నా దొరకడం లేదు.

పేదవాడి నుంచి ఉన్నవాడి వరకు అందరూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి వచ్చినప్పుడు రేపటి నుంచి నీటి సమస్య తీరుతుందని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతారని ప్రజలు ఎదురుచూశారు. ఈ ప్రభుత్వం విశాఖ ప్రజలకు కనీసం మంచి నీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎందుకు, ఈ పరిపాలన ఎందుకు అని ప్రజలు ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది.

2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయల విలువైన భూములను బినామీలకు కట్టబెడుతున్నారు. ఊరూ పేరు లేని కంపెనీలకు వందలాది ఎకరాలు ఇచ్చారు. వాటిలో ఒక్క కంపెనీ అయినా నిర్మాణం చేపట్టిందా? స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చిందా? ఎందుకు ఇవ్వలేదు? ఇచ్చిన కంపెనీల్లో చాలా వరకు రియల్ ఎస్టేట్ కంపెనీలుగా కనిపిస్తున్నాయి.

విశాఖ అభివృద్ధి చెందితే అమరావతి రియల్ ఎస్టేట్‌కు దెబ్బ తగులుతుందనే ఉద్దేశంతో విశాఖ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని స్పష్టంగా అర్థమైపోతుంది. విశాఖకు నీరు కూడా అందకుండా పోతే పెట్టుబడిదారులు ఈ నగరం వైపు ఎందుకు చూస్తారు? విశాఖను అభివృద్ధిని పణంగా పెట్టి మరీ అమరావతిని ప్రమోట్ చేసుకోవాలన్న ఆలోచన రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.1,000 కోట్లు ఇచ్చాం, రూ.10 వేల కోట్లు ఇచ్చాం, రూ.20 వేల కోట్లు ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆ డబ్బులు ఎందుకోసం ఇచ్చారు? బ్యాంకు రుణాలు చెల్లించకపోతే ప్లాంట్ వేలానికి వెళ్లే పరిస్థితిని నివారించేందుకు కేంద్రం నిధులు విడుదల చేసి ఉంటే, దాన్ని కార్మికులను, ప్లాంట్‌ను ఉద్ధరించినట్లు చెప్పుకోవడం ఏమిటి? కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో 6,500 మందిని ఎందుకు తొలగించారు? పర్మినెంట్ ఉద్యోగులకు ఎందుకు వీఆర్ఎస్ ఇచ్చారు?

ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారింది. 2019 నుంచి 2024 వరకు జగన్ గారి ప్రభుత్వం పేద కుటుంబాలకు భూములు ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. విశాఖ నగరంలో సుమారు 1.30 లక్షల కుటుంబాలకు సొంత స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించుకునే కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం మారిన తర్వాత ఆ ఇళ్ల నిర్మాణాలను అడ్డుకున్నారు.

. ముడసర్లోవ, మేదరగడ్డ, రైవాడ రిజర్వాయర్లు ఎండిపోయాయి. తాడిపూడి నుంచి నీరు రావడం లేదు. పోలవరం నీరు అనకాపల్లి వరకు వచ్చిందని చెబుతున్నారు. మరి ఆ నీరు విశాఖకు ఎందుకు రాలేదు? ఈ సమస్యపై ఒక్క మంత్రి అయినా సమీక్ష నిర్వహించారా? వచ్చే ఏడాది వర్షాలు పడతాయని చెప్పడానికి ముఖ్యమంత్రిని ప్రజలు ఎన్నుకోలేదు.

కరవు పరిస్థితులు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి, నగరానికి నీరు ఎలా అందించాలి, పరిశ్రమలకు నీరు ఎలా ఇవ్వాలన్న దానిపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలి. రాజకీయ విమర్శలు మానేసి తక్షణమే విశాఖ ప్రజల దాహార్తి తీర్చే చర్యలు చేపట్టాలని గుడివాడ్ అమర్నాథ్ డిమాండ్ చేశారు.

# ఘనంగా టిడిపి నేత అరవింద్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- నగర పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్లెల్ల కిషోర్**

**- అరవింద్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు**




**హైదరాబాద్:** తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్: లోని నగర పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్లెల్ల కిషోర్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులందరూ అరవింద్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్లెల్ల కిషోర్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అరవింద్ కుమార్ గౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయం. పార్టీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, అధినేత ఆశయ సాధనకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. అరవింద్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సంతోషంగా నూరేళ్లు జీవించాలని, పార్టీకి మరిన్ని ఉన్నతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం." అని అన్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పి.బాలరాజ్ గౌడ్, భాను ప్రకాష్, ఎస్.ప్రకాష్, భవాని శ్రీనివాస్, మచ్చేంధర్, మహేంధర్, సత్తన్న, రవి, యాదగిరి తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం సెప్టెంబర్ 20, 2026 ‖

# అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదు

- 'కల్పిత నాయకుడు' పుస్తకంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతికిరణ్



**హైదరాబాద్, మహానాడు:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల భారతీయ జనతా పార్టీ సంపూర్ణ అంకితభావంతో ఉందని, ఆయనను కించపరిచేలా ఎవరు వ్యవహరించినా బీజేపీ చూస్తూ ఊరుకోదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతికిరణ్ స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. హమార ప్రసాద్ అనే వ్యక్తి రాసిన 'కల్పిత నాయకుడు' అనే పుస్తకానికి, భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు.

ఈ సందర్భంగా వేముల అశోక్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక్క వర్గానికే కాకుండా యావత్ భారతదేశానికే మహోన్నత నాయకుడని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదంతో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితంతో ముడిపడి ఉన్న మహూ (జన్మస్థలం), లండన్ (విద్యాభ్యాసం), నాగ్‌పూర్ (దీక్షాభూమి), ఢిల్లీ (మహాపరినిర్వాణ స్థలం), ముంబై (చైత్యభూమి) ప్రాంతాలను 'పంచతీర్థాలు'గా అభివృద్ధి చేసి, జాతికి అంకితం చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని గుర్తుచేశారు.

తెలంగాణలో బీజేపీ రోజురోజుకూ తిరుగులేని ప్రజాశక్తిగా ఎదుగుతుండటాన్ని జీర్ణించుకోలేక, విపక్షాలు రాజకీయ లబ్ధి కోసం హమార ప్రసాద్ రాసిన రాతలను బీజేపీకి అంటగట్టే కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. హమార ప్రసాద్ బీజేపీ కార్యకర్త కాదని, పార్టీతో ఆయనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సమాజంలో చిచ్చుపెట్టేందుకు కొన్ని శక్తులు చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అంబేద్కర్‌ను అవమానించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని హెచ్చరించారు.

అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతికిరణ్ మాట్లాడుతూ.. తన రక్తాన్ని సిరాగా మార్చి రాజ్యాంగాన్ని లిఖించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికార ఫలాలు దక్కేలా చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి రాజ్యాంగ నిర్మాతను అవమానించే రీతిలో ఎటువంటి సైద్ధాంతిక నేపథ్యం లేని హమార ప్రసాద్ తన వ్యక్తిగత పైత్యంతో రాసిన పుస్తకాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌తో హమార ప్రసాద్ గతంలో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ బురదజల్లే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంగ్రామ యాత్రల ద్వారా బండి సంజయ్ వీధివీధినా పర్యటించినప్పుడు లక్షలాది మంది యువకులు, అలాగే ఎస్సీ బస్తీలలో ప్రజలతో మమేకమైనప్పుడు కిషన్ రెడ్డితో అనేకమంది సాధారణ ప్రజలు కలిసి ఫోటోలు దిగడం సహజమని పేర్కొన్నారు.

ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, స్టేట్ మీడియా ప్యానెలిస్ట్ రాజు ముదిరాజ్, పార్టీ మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మెడికల్ సెల్ కో-కన్వీనర్లు డాక్టర్ రష్మిక, డాక్టర్ రామకృష్ణ, ఎండోమెంట్స్ సెల్ జాయింట్ కన్వీనర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకతో సొంతింటి కల సాకారం

- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మహానాడు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టిన ఉచిత ఇసుక పథకం బడుగు బలహీన వర్గాలకు ఉపాధిని కల్పించడంతో పాటు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఎంతగానో తోడ్పాటును అందించిందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో దాదాపు 8,94,745 మంది ఇసుక పథకాన్ని ఉపయోగించుకోవడం జరిగింది. 2,12,50,817 మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుకను ఇప్పటివరకు సరఫరా చేశాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో నిర్మాణ రంగం కూడా వేగంగా ఊపందుకుంది. జగన్ హయాంలో ఉపాధి లేక ఇసుక కొరతతో నిర్మాణ రంగం కుదేలైంది. లక్షలాది మంది కార్మికులు పనిలేక ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. దాదాపు 35 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరత వల్ల ఉపాధి లేక రోడ్డున పడ్డారు. ఇసుక ధర భారీగా పెంచడంతో ఇళ్ల నిర్మాణం, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు మధ్యలోనే నిలిచిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాయి.

నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంతో ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు తిరిగి ఏపీకి వచ్చి ఉపాధి పొందుతున్నారు. ఉచిత ఇసుక పథకంతో బడుగు బలహీన వర్గాల సొంతింటి కల స్వప్నాన్ని సాకారం చేసింది. కృత్రిమ కొరత బ్లాక్ మార్కెట్ లేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో ఉచిత ఇసుకను పంపిణీ చేస్తోంది. ఉచిత ఇసుక విధానం గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతికి తోడ్పతుంది.

సొంత నివాస గృహాల నిర్మాణానికి, పశువుల పాకతో తొట్ల నిర్మాణానికి చేయూతనిస్తోంది. ఉచిత ఇసుక విధానం ద్వారా తాపీ పనివారు, వడ్రంగిలు, ప్లంబర్లు, పెయింటర్లు, ఎలక్ట్రీషియన్లతో సహా వివిధ రంగాలకు చెందిన సుమారు 80 లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. కూలీల చేతికి నిరంతరం ఉపాధి లభిస్తూ రాష్ట్ర ప్రగతికి సరికొత్త పునాదిలా ఈ విధానం పనిచేస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో పొరుగు రాష్ట్రాలకు ఇసుకను సరఫరా చేస్తూ రాష్ట్రంలో లారీ ఇసుకను రూ.లక్ష చొప్పున విక్రయించారు. నేడు బ్లాక్ మార్కెట్‌కు తావు లేకుండా ఇసుక అందరికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని మంత్రి తెలిపారు.

# త్వరలో మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ప్రారంభం

- 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనే ధ్యేయం
- రాష్ట్రాల అభివృద్ధి, వనరుల సమీకరణపై కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులు నిపుణులతో అత్యున్నత స్థాయి బ్రెయిన్‌స్టార్మింగ్ సెషన్
- వ్యవసాయ, ఎనర్జీ రంగాల్లో సవాళ్లు
- ప్రైవేట్ భాగస్వామ్యంపై విస్తృత చర్చ
- న్యూఢిల్లీలో ఏపీ భవన్ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**న్యూఢిల్లీ:** 'విజన్ 2047' లక్ష్యాల సాధన కోసం దేశంలోనూ, వివిధ రాష్ట్రాలు తమ లక్ష్యాలను ఏ విధంగా నిర్దేశించుకోవాలి, ఆ లక్ష్యాలను చేరుకోవడానికి ఆర్థిక వనరులను ఏ రకంగా సమీకరించుకోవాలి అనే అంశాలపై కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులు నిపుణులతో అత్యున్నత స్థాయి బ్రెయిన్‌స్టార్మింగ్ సెషన్ జరిగినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

కేంద్రం నుంచి వచ్చే సాధారణ నిధులకు భిన్నంగా, భవిష్యత్ అవసరాలకోసం అదనపు వనరులను ఎలా సమకూర్చుకోవాలనే కోణంలో ఈ సదస్సు ఉపయోగపడిందని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేకంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర ఆర్థిక శాఖ నేతృత్వంలో అన్ని రాష్ట్రాల ఆర్థిక శాఖ మంత్రులు, ప్రైవేట్ రంగ నిపుణులు, ఆర్థిక వేత్తలు, రిటైర్డ్ సీనియర్ బ్యూరోక్రాట్లతో కలిసి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది ఒక గొప్ప శుభపరిణామమని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ప్రధానంగా కీలక రంగాలపై దృష్టి పెట్టామని మంత్రి తెలిపారు.

వ్యవసాయ రంగంలో ఉన్న సవాళ్లు, ఆ రంగానికి కావలసిన పెట్టుబడులు, క్రెడిట్ ఫెసిలిటీస్, వాటర్ ఇంటిగ్రేషన్, రైతులకు ఎదురయ్యే క్లైమేట్ మార్పుల రిస్క్‌లను తగ్గించడం వంటి అంశాలపై చర్చించినట్లు చెప్పారు.

అలాగే ఎనర్జీ రంగంలో అవకాశాలు, పబ్లిక్-ప్రైవేట్ సెక్టార్ భాగస్వామ్యాన్ని పెంచడంపై టాటా గ్రూప్, కోటక్ గ్రూప్ నిపుణులు, మాజీ ప్లానింగ్ కమిషన్ చైర్మన్ల సలహాలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో విజయవంతమైన ప్రయోగాలను ఇక్కడ చర్చించామని, ఇది కేంద్రానికి, రాష్ట్రాలకు మరియు సమాజానికి భవిష్యత్తులో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో హార్టికల్చర్ అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ గౌ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ మొదటి వారంలో మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ప్రారంభోత్సవాన్ని నిర్వహించాలని భావిస్తున్నారని తెలిపారు. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని కూడా ఆహ్వానించడం జరిగిందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీలు ఖరారు కానున్నాయని చెప్పారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై స్పందిస్తూ.. ఈసారి ఎల్నినో ప్రభావం దక్షిణ భారతదేశంలో చాలా తీవ్రంగా ఉందని, దీనివల్ల తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ముందుగా ఉన్న పంటలను కాపాడుకోవడం, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్‌లో వివరించారు

# ఎమ్. బీ. శ్రీనివాసన్ పాట



"తెన్నజ?కీత్తు ఊఇజలిలే..."

జయకాంతన్ రచన ఇది!

1960లో వచ్చిన పాదై తెరియుదు పార్ తమిళ్ష్ సినిమాలోని పాట "తెన్నజ?కీత్తు ఊఇజలిలే..."

దక్షిణ భారతదేశంలో వచ్చిన విలక్షణమైన సంగీత దర్శకుడు, పెండ్యాల కన్నా గొప్ప సంగీతజ్ఞత, గొప్ప ఎబంఅఝ్రీ టశ్రీఖజశీతీ ఖఅవ టశ్రీఖఅతీ ఉన్న సంగీత దర్శకుడు ఎమ్.బీ. శ్రీనివాసన్. దక్షిణాదిలో సలిల్ చౌధరీ వంటి వారు ఎమ్.బీ. శ్రీనివాసన్.

ఎమ్.బీ. శ్రీనివాసన్ చిత్తూరులో పుట్టిన తమిళ్ష్ వారు. 1960లో తమిళ్ష్‌లో వచ్చిన 'పాదై తెరియుదు పార్' సినిమాతో సినిమా సంగీత దర్శకుడయ్యారు ఎమ్.బీ. శ్రీనివాసన్.

కమ్యునిస్ట్ వ్యక్తులు అయి ఉండీ కూడా సౌష్టమైన సంగీతాన్ని , విద్వత్ సంగీతాన్ని, మధురమైన సంగీతాన్ని, గొప్ప సంగీతాన్ని, ప్రతిభావంతమైన సంగీతాన్ని

సృజించి సమర్పించిన మనదేశ సంగీత దర్శకుల్లో ఒకరు సలిల్ చౌధరీ మరొకరు ఎమ్.బీ. శ్రీనివాసన్, మరొకరు మలయాళం దేవరాజన్. ఈ దేవరాజన్ 100 శాస్త్రీయ రాగాల్ని సినిమా పాటల్లో ఉపయోగించారు. మన తెలుగు సినిమాలో ఉన్న మొత్తం సంగీత దర్శకులు అందరూ కలిసి ఎన్ని రాగాల్ని ఉపయోగించి ఉంటారు? మన తెలుగు ఘంటసాల - పెండ్యాల మేధావులు చెప్పగలరా?

కమ్యునిస్టులలో సరైన సంగీత స్పృహ, musical aesthetic sense, సంగీతం పరంగా మేలైన సృజనాత్మకత, ప్రజ్ఞ, ప్రతిభ ఉన్నవాళ్లు కూడా ఆ ముగ్గురేనేమో?

తమిళ్ష్ (10), మలయాళం (40) తెలుగు (2 ,3) సినిమాల్లో విశేషమైన పాటలు చేశారు ఎమ్. బీ. శ్రీనివాసన్. 1960ల కాలానికి దక్షిణాదిలో ఎమ్. బీ. శ్రీనివాసన్ పాటలు ప్రత్యేకమైన్ శీఅవ, వఞబతీవ, టవవశ్రీతో రూపొందాయి. ఈ ప్రత్యేకమైన్ శీఅవ, వఞబతీవ, టవవశ్రీ అన్నవి పెండ్యాల-ఘంటసాల వంటి వారికి బొత్తిగా తెలియనివి, తెలుగు మధ్యతరగతి మాంద్యానికీ తెలియనివి.

60వ దశాబ్ది దక్షిణాది పాటల పోకడకు, పరిధికి, అభిరుచికి అతీతంగా గొప్ప పాటలు చేశారు ఎమ్. బీ. శ్రీనివాసన్.

సినిమాల్లోనే కాదు ఆకాశవాణి కోసం తెలుగు, తమిళ్ష్, కన్నడం భాషల్లో గొప్ప బృంద (choral group) గానాలు చేశారు. వాటిల్లో దాశరథి రాసిన "పిల్లల్లారా, పాపల్లారా..." అన్న బృందగానం చాల ప్రశస్తమైంది.

జష్ట్రశీఅతీ ఎబంఅష ఎమ్. బీ. శ్రీనివాసన్ ప్రత్యేకత.

ఎమ్. బీ. శ్రీనివాసన్ తెలుగులో వివాహబంధం సినిమాలో "నీటిలోన నింగిలోన నీవే ఉన్నావులే..." పాటను గొప్పగా చేశారు. 1964 నాటి తెలుగు సినిమా పాట తీరుకు అతీతంగా వచ్చిన పాట అది. తెలుగు సినిమా పాటకు మించిన స్థాయి పాట అది. అందుకే ఆ పాట మన విశ్వనాథ సత్యనారాయణ గారి ప్రశంసను అందుకుందేమో?

ఈ "తెన్నజ?కీత్తు ఊఇజలిలే..." పాట కూడా ప్రత్యేకమైన్ శీఅవ, వఞబతీవ, టవవశ్రీతో ఉంటుంది. చాల విశేషమైన పాట ఇది. ఈ పాటను విన్నాక ఎమ్. బీ. శ్రీనివాస్ దక్షిణాది సలిల్ చౌధరీ అని అనాలి అని అనిపిస్తుంది.

పరిచయ సంగీతం, పల్లవి, చరణాలు, రితమ్, అతీవతీశ్రీబఎవ ఎబంఅష ఈ అన్నిటి పరంగానూ ఈ పాట నిర్మాణంలో మరో పార్శ్వాన్ని లేదా మరో కోణాన్ని దర్శించారు; ప్రదర్శించారు ఎమ్.బీ. శ్రీనివాసన్.

"చెలికాడు నిన్నే రమ్మని పిలువ...", "నన్ను దోచుకుందువటే..." వంటి పాటలు వచ్చిన మన తెలుగులో ఇదిగో ఈ "తెన్నజ?కీత్తు ఊఇజలిలే..." వంటి విశేషమైన పాటలు వచ్చాయా? వచ్చుంటే నాకు తెలపండి; రాలేదు అని తెలిసిపోతే అందుకు కారణం ఏమిటో ఇప్పటికైనా తెలుసుకుందాం.

పెండ్యాల, ఘంటసాల, చలపతి రావు, వేణు, టీ.వీ. రాజు వంటి వాళ్ల 'తెలుగు మూస'కు అతీతమైన టశ్రీఖజశీతీతో, ప్రజ్ఞతో, సృజనాత్మకతతో వచ్చిన పాట ఇది.

('నన్ను అపార్థం చేసుకోవద్ద'ని 'ఘంటసాల-పెండ్యాల తెలుగు మేధోద్ధృతి'కి నా సూచన. పామరుణ్ణయిన నాకు 'ఆ మేధోద్ధృతి' నుంచి మినహాయింపు ఇవ్వమని

మనసా, వాచా కోరుకుంటున్నాను)

పీ.బీ. శ్రీనివాస్, ఎస్. జానకి పాడారు. వాళ్లు మాత్రమే ఇటువంటి విశేషమైన పాటల్ని పాడగలరు; సంగీత దర్శకుడి ఆలోచనను, ప్రణాళికను, ప్రయోగశీలతను సాకారం చేశారు పీ.బీ. శ్రీనివాస్, ఎస్. జానకి. ఈ పాటలోని పీ.బీ. శ్రీనివాస్ టశ్రీఖజశీతీ ఖఅవ టశ్రీఖఅతీ ఘంటసాలకు కలలో కూడా ఊహకందనిది.

ప్రముఖ రచయిత, మేధావి జయకాన్తన్ (జయకాంతన్) రాసిన పాట ఇది. జయకాన్తన్ రచనల గొప్పతనం తెలిసిందే.

జయకాన్తన్ నవలో, కథో ఎంత విశిష్టమైందో ఈ పాట సంగీతం, గానం పరంగానూ అంత విశిష్టమైంది.

ఒక్క మాటలో చెప్పాలంటే ఈ పాట అన్ని రకాలుగానూ జయకాన్తన్ రచన వంటిది; స్థాయిది!

దక్షిణాదిలో వచ్చిన ఒక విశిష్టమైన పాట ఇది.

**-రోచిష్మాన్**
**9444012279**

(ఇక్కడ ఘంటసాల ప్రస్తావన ఎందుకు? ఘంటసాల గానం వల్ల, ఘంటసాలే గొప్ప గాయకుడు అనే మధ్యతరగతి మేధ వల్ల తెలుగు పాట ఎంతో దెబ్బతింది! కొన్ని దశాబ్దులుగా ఈ పరిస్థితి తెలుగులో మారడం లేదు. అందుకే నేను పదేపదే ఈ మాటను చెబుతున్నాను. "బుద్ధి చెప్పు వాడు గుద్దితే నేమయా" అని వేమన మాట. "గుద్ది అయినా బుద్ధి చెప్పాలి" అన్నది నా చింతన)

# ప్రజారోగ్యమే లక్ష్యంగా "సుజనా ఫౌండేషన్" ఉచిత వైద్య సేవలు

**విజయవాడ:** పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, కేంద్రమాజీ మంత్రి, సుజనా చౌదరి ఆధ్వర్యంలోని "సుజనా ఫౌండేషన్" ద్వారా శనివారం కొత్తపేట, కే బీ ఎన్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.






ప్రజారోగ్యమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి, పశ్చిమలో ప్రతి వారం ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో డెంటల్, కంటి పరీక్షలు, జనరల్ ఫిజీషియన్ వైద్య సేవలతో పాటు బీ పీ, షుగర్, ఈ సీ జీ, 2డి ఎకో, ఎక్స్ రే, మరియు రక్త పరీక్షలు, ఉచితంగా చేస్తున్నారు.

కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ,మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా అందించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు..ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరంలో 95 మందికి నిపుణులైన వైద్యుల బృందం ప్రత్యేక శ్రద్ధతో చికిత్సలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

వాసన్ ఐ కేర్,హెల్ప్ హాస్పిటల్ డాక్టర్స్,గవర్నమెంట్ డెంటల్ డాక్టర్స్, సుజనా ఫౌండేషన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఈ శిబిరంలో తమ సేవలందించారు.

# ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

- వెబ్ ఆప్షన్లలో సాంకేతిక లోపాలపై సమగ్ర విచారణ జరపాలి
- వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శికి సంఘం లేఖ

**గుంటూరు, మహానాడు:** ప్రస్తుతం జరుగుతున్న ఎంబీబీఎస్ వైద్య ప్రవేశాల కౌన్సెలింగ్‌లో మెరిట్ సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ (ఎంఆర్‌సీ) విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

రిజర్వేషన్ కేటగిరీకి చెందిన విద్యార్థులు మెరిట్ సాధించినప్పటికీ వారిని ఓపెన్ కేటగిరీ కింద పరిగణించకపోవడంతోపాటు, వెబ్ ఆప్షన్ల నమోదులో సాంకేతిక పరిమి తుల కారణంగా పలువురు నష్టపోతున్నారని పేర్కొంది. ఈ అంశంపై వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీర పాండియన్ ఐఏఎస్‌కు సంఘం తరఫున లేఖ రాసినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం.రవిశంకర్ తెలిపారు.

### వెబ్ ఆప్షన్లలో సాంకేతిక సమస్య

అవగాహన లోపంతో మొదటి రౌండ్‌లో తక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేయడంతో ఓ విద్యార్థికి గుంటూరు మెడికల్ కాలేజీలో బీసీ-బీ కోటా కింద సీటు లభించిందని రవిశంకర్ తెలిపారు. వాస్తవానికి ఆ విద్యార్థి సాధించిన మెరిట్ ఆధారంగా ఓపెన్ కేటగిరీ కింద సీటు పొందే అర్హత ఉందన్నారు. ఈ తప్పును సరిదిద్దుకునేందుకు రెండో రౌండ్‌లో ఆంధ్ర మెడికల్ కాలేజీని మొదటి ప్రాధాన్యతగా, గుంటూరు మెడికల్ కాలేజీని రెండో ప్రాధాన్యతగా నమోదు చేసిన అనంతరం మిగిలిన ఆప్షన్లను కంప్యూటర్ వ్యవస్థ నిలిపివేసిందని పేర్కొన్నారు. దీంతో విద్యార్థి పూర్తిస్థాయిలో అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. ఇలాంటి కారణాలతో ఎంతోమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నష్ట పోతున్నారని రవిశంకర్ అన్నారు. ఆరోగ్య విశ్వవిద్యాలయ మార్గదర్శకాల ప్రకారం రిజర్వ్‌డ్ కేటగిరీ విద్యార్థులు మెరిట్ సాధించినప్పుడు వారిని ఓపెన్ కేటగిరీలో ఎంఆర్‌సీ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఓపెన్ కేటగిరీ సీట్లు దక్కకుండా వారి కేటగిరీ సీట్లకే పరిమితం చేశారా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని సంఘం డిమాండ్ చేసింది. విద్యార్థుల కౌన్సెలింగ్ రికార్డులతోపాటు రెండో రౌండ్ వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక లాగ్‌లను పరిశీలించి, వెబ్ ఆప్షన్లు ఎందుకు డిజేబుల్ అయ్యాయో తేల్చాలని కోరింది. సాంకేతిక, విధానపరమైన లోపాలు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

# దుగరాజపట్నంలో పెద్ద నౌకా నిర్మాణ కేంద్రం

- ఆంధ్రప్రదేశ్‌కు అరుదైన అవకాశం



చరిత్రలో నిలిచిపోయే ఒక అడుగు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం ఇక కేవలం సుందర సముద్ర తీరం మాత్రమే కాదు - దేశానికే గర్వకారణమైన నౌకా నిర్మాణ శక్తి కేంద్రంగా మారబోతోంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఇప్పుడు ఒక రూపం వచ్చింది.

ఇవ్వాళ సెప్టెంబర్ 18, 2026న అమరావతిలో, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు సమక్షంలో, దేశంలోనే అగ్రగామి రక్షణ నౌకా నిర్మాణ సంస్థ మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (MDL) - ఒక నవరత్న రక్షణ PSU - NSHIP-AP (ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సంస్థ)తో ఒక చారిత్రాత్మక ఒప్పందంపై (వీశీఖ) సంతకాలు చేసింది. ఈ ఒప్పందంపై వీణా తరఫున కెప్టెన్ జగ్‌మోహన్ (రిటైర్డ్), NSHIP-AP తరఫున శ్రీ ప్రవీణ్ అదిత్య సి.వి., IAS సంతకాలు చేశారు.

సంఖ్యలే చెబుతున్నాయి ఇది ఎంత గొప్పదో:

సుమారు 15,000 కోట్ల పెట్టుబడి, రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో

దాదాపు 45,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు

1.2 మిలియన్ గ్రాస్ టన్నేజ్ వార్షిక సామర్థ్యం, భవిష్యత్తులో మరింత విస్తరణకు అవకాశం

మొత్తం ప్రాజెక్టు విలువ షిప్‌యార్డుకు 29,254 కోట్లు, పోర్టుకు 9,513 కోట్లు (TEFR అంచనా)

ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ షిప్‌లు, LNG క్యారియర్లు వంటి భారీ వాణిజ్య నౌకలను నిర్మించే ఈ షిప్‌యార్డ్, వీణాని కేవలం రక్షణ నౌకా నిర్మాణం నుంచి పెద్ద ఎత్తున వాణిజ్య నౌకా నిర్మాణం వైపు తీసుకెళ్లే కీలక అడుగు. ఇది మన దేశ "మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047" మరియు షిప్‌బిల్డింగ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (SbDS) లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానమైంది - 2047 నాటికి ప్రపంచంలోనే టాప్ 5 నౌకా నిర్మాణ దేశాల్లో ఒకటిగా భారత్‌ను నిలబెట్టాలన్న బృహత్తర లక్ష్యం.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటల్లో చెప్పాలంటే, ఆంధ్రప్రదేశ్ తన సుదీర్ఘ తీరప్రాంతాన్ని, వ్యూహాత్మక స్థానాన్ని, పారిశ్రామిక వాతావరణాన్ని ఉపయోగించుకుని ఈ జాతీయ లక్ష్యంలో ముందంజలో నిలవాలని సంకల్పించింది. వీణా సీఎండీ కెప్టెన్ జగ్‌మోహన్ మాటల్లో, దుగరాజపట్నం అంతర్జాతీయ స్థాయి పోటీతత్వం ఉన్న షిప్‌యార్డును నిర్మించేందుకు అవసరమైన స్థాయి, సముద్ర సామర్థ్యం రెండూ అందిస్తుంది.

ఇది కేవలం ఒక పరిశ్రమ కాదు - వేలాది కుటుంబాలకు జీవనోపాధి, అనుబంధ పరిశ్రమల వెల్లువ, మెరైన్ ఇంజినీరింగ్ నైపుణ్యాల కేంద్రంగా ఎదిగే అవకాశం. ఆంధ్రప్రదేశ్ తీరం ఇకపై దేశ నౌకా నిర్మాణ పటంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడబోతోంది!

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఉత్తమ్ లక్ష్యం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**కోదాడ:** తెలంగాణలో ఏ ప్రాంతంలో నిరుద్యోగులుగా ఉన్న యువతకైనా ఏ విధంగానైనా ఉపాధి కల్పించాలని, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే తపనతోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంత పెద్ద జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

కోదాడ సీసీ రెడ్డి కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని తీసుకొని మా అందరినీ ఆహ్వానించి, యువతను కలుసుకునే అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని అన్నారు.

ఈ సంవత్సరం వారు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నా.. తీవ్రమైన ప్రభావంతోనే మన ప్రాజెక్టులు నిలబడ్డాయన్నారు. చాలా మంది రైతాంగం ఇంకా రెండు పంటలు వేయాలని ఎదురు చూస్తున్నారని, 24 గంటలు వేసిన పంటలను ఏ విధంగానైనా కాపాడాలనే తపనతోనే శాఖ మంత్రిగా పనిచేస్తున్నారని కొనియాడారు.

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వడ్లు కొనుగోలు చేసిన ఘనత ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. తాము ఎప్పటికప్పుడు మంత్రి ఉత్తమ్‌తో చర్చిస్తూ ఉంటామని, ఎక్కడ నోట్ల పాటలు ఉన్నాయి, ఏం చేద్దాం అనే అంశాలపై మాట్లాడుకుంటామన్నారు.

అందరి లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలో రైతుల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయడమేనని ఈ సందర్భంగా మనవి చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

# మహానాడు ®

Mahanaadu Media

9

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం సెప్టెంబర్ 20, 2026 ‖

## అష్టదరిద్రాల జగన్‌కు.. “వాటర్ మ్యాన్ చంద్రబాబు” విజన్ ఏం తెలుసు?

మొదటి పేజీ తరువాయి..

అభాండాలు వేస్తున్న నీ తీరు చూసి జనం నవ్వుకుంటున్నారు

ముందస్తు ప్రణాళికతో రైతన్నకు కొండంత అండగా.. ఫిబ్రవరి నుంచే అధికారులతో సమీక్షలు, “రైతన్న మీకోసం” వంటి కార్యక్రమాలతో పెద్ద ఎత్తున రైతుల్లో కూటమి ప్రభుత్వం చైతన్యం తీసుకొస్తూనే ఉంది. అందులో భాగంగానే 108% పెరిగిన పంటల బీమా, 23.6% పెరిగిన పప్పుధాన్యాల సాగు.. ఇది రాష్ట్రాన్ని కాపాడే నాయకుడి విజన్

వెలిగొండ, పోలవరం ఎడమ కాలువను పరుగులు తీయించిన విజనరీ లీడర్ చంద్రబాబు గారి జల వ్యూహం ముందు.. నీ చౌకబారు సెటైర్లు గడ్డిపోచతో సమానం."సిగ్గులేని వారికి నవ్వులే అలంకారం" అన్నట్లుగా.. రాష్ట్రాన్ని అరిష్టాలతో ముంచెత్తిన నీకు, విజన్ ఉన్న నాయకుడిపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే ప్రజలు నమ్మరు. ప్రజలకు తెలుసు.. ఎవరు రాష్ట్రాన్ని ముంచే దరిద్రమో, ఎవరు ప్రతి నీటి చుక్కను కాపాడే అపర భగీరథుడో?!

- శశి

## విద్యార్థులకు మరింత ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫాం

మొదటి పేజీ తరువాయి..

ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ , సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ పాలనలో ఎస్సీ అధికారులకు నో పోస్టింగ్

- సీఎం కార్యాలయంలో ఒక్క ఎస్సీ అధికారి లేడు
- కనీసం మీ చుట్టూ ఉన్న ‘కలెక్షన్ బ్యాచ్’ లో అయినా ఒక్కడైనా ఎస్సీ ఉన్నడా?
- మీ వెంట తిరిగిన ఎస్సీలు ఎంత మంది?
- వాళ్లలో ఎంత మంది మీలాగా రియాల్టర్లు/బిల్డర్లు అయ్యారు?
- మీరు-పొంగులేటిలు కక్షతో సస్పెండ్ చేసిన అధికారుల్లో మెజారిటీ ఎస్సీ ఎస్టీలే
- క్రషర్ అనుమతి ఇవ్వకుంటే మాదిగ ఇంజనీరును జైలుకు పంపారు
- స్పీకర్,డిప్యూటీ సిఎం, ఎస్సీ మంత్రులు, ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి అవమానించారు
- ‘ఎక్స్’ వేదికగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: రేవంత్ రెడ్డి గారు, మీరు ఎస్సీల (దళితుల) పై అవకాశ వాద ప్రేమల డ్రామాలు బంద్ చేయండి. పిల్లి కళ్లు మూసుకుని పాలుతాగుతూ నన్నెవరూ చూడడం లేదనుకుంటే పొరపాటే.

మొదట మీ సీయం కార్యాలయం లోనే ఎస్సీ వర్గానికి చెందిన ఆఫీసర్లు ఎవరూ లేరు, ఎందుకు? ఉంటే వాళ్ల వివరాలు ప్రజలకు చెప్పండి. కనీసం మీ చుట్టూ ఉన్న ‘కలెక్షన్ బ్యాచ్’ లో అయినా ఒక్కడైనా ఎస్సీ ఉన్నడా? ఉంటే ఆయన వివరాలు బయటపెట్టండి.

మీ 25 సంవత్సరాల రియల్ ఎస్టేట్ వ్యాపారం లో మీ వెంట తిరిగిన ఎస్సీలు ఎంత మంది? వాళ్లలో ఎంత మంది మీలాగా రియాల్టర్లు/బిల్డర్లు అయ్యారు? విల్లాలు కొనుక్కున్నరు? ఎంత మంది ఫార్చ్యూనర్ కార్లు కొనుక్కున్నరు? కనీసం మారుతి కార్లయినా కొనుక్కున్నరా?

మాదిగ ఉద్యోగులు అందరూ మీరేదో చేస్తారని ఆశతో శిల్ప కలావేదిక లో ఒక మీటింగ్ పెట్టి మిమ్మల్ని ‘రేవంత్ మాదిగ’ అని ఆకాశానికి ఎత్తుతే.. మీరు మీ అల్లుడి క్రషర్ కు అక్రమ పర్మిషన్ ఇవ్వలేదని ,మాదిగ ఇంజనీర్ అంబేద్కర్ ను ?200 కోట్ల అక్రమ ఆస్తులు ఉన్నయని అభియోగం మోపి జైలుకు పంపారు! ఇప్పుడు ఆ లెక్కలు తప్పని తలపట్టుకున్నరు! ఆయన ఉద్యోగం పోయి రోడ్ల మీద పడ్డాడు.

ఎంత మంది ఎస్సీ అధికారులకు మంచి పోస్టింగ్ లు ఇచ్చిండ్రు మీరు? లెక్కలు తీయండి. మీరు-పొంగులేటిలు కక్షతో సస్పెండ్ చేసిన అధికారుల్లో మెజారిటీ ఎస్సీ ఎస్టీలే. మీరు ఆటోల్లో కుక్కి ఎర్రవల్లి కి పంపించిన డప్పు కళాకారులకు కూడా ఇంత వరకు జీతాలు ఇవ్వకపోతిరి? నిన్న వాళ్లు సమ్మె కూడా చేసిండ్రు. మీ హయాంలో అత్యంత పవిత్రమైన గౌలిదొడ్డి క్షేత్రాన్ని బండెల దొడ్డిగా మార్చారు. కర్ల రాజేష్, ఎర్ర రాజశేఖర్ లను చంపింది ఎవరు?

వేముల వీరేశం ను పిర్రలు వాచేలా కొట్టమని చెప్పింది ఎవరు? మీరు కాదా? అసెంబ్లీ లో వేముల వీరేశం పెట్టిన స్వీటును తాకకుండా తిరస్కరించింది ఎవరు? మందుల సామేలు ఇంటి మీద గుడ్లు వేయించింది ఎవరు? మీరు కాదా? చేవెళ్ల సాక్షిగా ఎస్సీలను మోసం చేసింది ఎవరు?మీరు కాదా?




యాదాద్రి గుడిలో ఎస్సీ మంత్రి భట్టిని నేలపై కూర్చోబెట్టింది ఎవరు? మీరు కాదా? గోచి కట్టుకున్న ప్రతోడు వైయస్ రాజశేఖర రెడ్డి కాలేడని అని దెప్పిపొడిచింది ఎవరు? మీరు కాదా? స్పీకర్ ను దళిత దళిత అని ప్రతిరోజూ చిత్రహింసలు పెట్టేదెవరు? మీరు కాదా? ఎస్సీ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలవకుండా ?2000 కోట్ల కుంభకోణానికి తెరలేపింది ఎవరు?

కేసీఆర్ ఎస్సీ బాల మల్లు ని ౧+××జ ఛైర్మన్ చేస్తే మీరు జగ్గారెడ్డి భార్యను చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే కేసీ ఆర్ ప్రతి ఒక్క ఎస్సీని గుండెలో పెట్టి కాపాడుకున్నడు, ఎన్నడూ చెప్పుకోలేదు. తన మనసులో ఉన్న ప్రేమను చేతల్లో చూపించాడు. వేల కోట్లు పంచాడు.

మీరు ప్రతిరోజూ ఎస్సీల పై నకిలీ ప్రేమ ఒలకబోస్తూ వాళ్లను పాతాళానికి తొక్కుతున్నారు. కేసీఆర్ ఎస్సీలను పైలెట్లు గా మారిస్తే, మీరు వాళ్లను ఇంకా పాలేరుల లాగానే చూస్తున్నారు. అందుకే అనుకుంటా దొర పాలేరును పంపించినట్లు మళ్లీ అదే వేముల వీరేశంను భయపెట్టి మళ్లీ ఎర్రవల్లి కి డప్పులు ఇచ్చి మరీ బందోబస్తు తో పంపించారు. దీనిపై మీరెక్కడ బహిరంగ చర్చ కు రమ్మంటే అక్కడికి వస్తా

## ‘బాలామృతం’లో రూ.1200 కోట్ల స్కామ్

- బాల సంజీవనిలో 40 కోట్ల దోపిడీ
- పసిపిల్లలు, గర్భిణుల పౌష్టికాహారంలోనూ కూటమి సర్కార్ దోపిడీ
- గుడ్డులో తూకం గల్లంతు
- ల్యాబ్ పరీక్షలు లేవు.. తనిఖీలు శూన్యం
- వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఫైర్




తాడేపల్లి: రాష్ట్రంలో పసిపిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అందాల్సిన పౌష్టికాహార పథకాల్లో కూటమి ప్రభుత్వం అత్యంత అమానవీయంగా దోపిడీకి పాల్పడుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీల ద్వారా పంపిణీ చేసే కోడిగుడ్లు, బాలామృతం పథకాల్లో టెండర్లను అడ్డగోలుగా సిండికేట్‌గా మార్చి తమకు అనుకూలమైనవారికే కట్టబెట్టారని మండిపడ్డారు.

నిబంధనల ప్రకారం గర్భిణులు, చిన్నారులకు కనీసం 50 నుంచి 70 గ్రాముల బరువున్న నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాల్సి ఉండగా, తూకంలో భారీగా కోత విధిస్తూ కేవలం 30 నుంచి 35 గ్రాముల నాసిరకం గుడ్లను ఇస్తూ పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని, రూ. 1200 కోట్ల విలువైన బాలామృతం టెండర్లలోనూ అర్హత నిబంధనలను మార్చి భారీ కుంభకోణానికి తెరలేపారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చివరికి పసిపిల్లల నోటికాడి గుడ్డును కూడా మింగేసే స్థాయికి దిగజారింది. అత్యధిక ధరలకు కోట్ చేయించుకుని, సిండికేట్‌గా మారి పసిపిల్లల పోషకాలపై సైతం కక్కుర్తి పడుతున్నారు. టెండర్ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందించే గుడ్డు కనీసం 50 నుంచి 70 గ్రాముల బరువు ఉండాలి. అప్పుడే వారికి అవసరమైన విటమిన్లు, పోషకాలు అందుతాయి. కానీ ఈ నాయకులు కేవలం 30, 35, 40 గ్రాముల బరువున్న చిన్న గుడ్లను తెచ్చి ఇస్తున్నారు.

అంటే 40 నుంచి 50 శాతం పరిమాణాన్ని తగ్గించేశారు. రాష్ట్రేతర ప్రాంతాల్లోని పౌల్ట్రీల నుంచి అతి తక్కువ ధరకు దొరికే నాసిరకం చిన్న సైజు గుడ్లను ఏరికోరి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ‘నెక్’ (చీజుజజ) ధరలను తీసుకుంటూనే, ఒక్కో గుడ్డుపై రవాణా ఛార్జీల పేరిట రూ. 1.10 వరకు అదనంగా దండుకుంటున్నారు.

పశ్చిమ గోదావరి, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, నెల్లూరు, విజయనగరం, విశాఖపట్నం సహా రాష్ట్రంలో ఎక్కడా చూసినా 35 గ్రాములకు మించిన గుడ్డు కనిపించడం లేదు. నిబంధనల ప్రకారం 50 గ్రాముల కన్నా తక్కువ ఉంటే రిజెక్ట్ చేసి టెండర్లు రద్దు చేయాలి. నెలకు 20 రోజులకోసారి ఐసీడీఎస్ అధికారులు శాంపిల్స్ సేకరించి అగ్‌మార్క్ ల్యాబ్‌లకు పంపి పరీక్షలు చేయించాలి.

కానీ పేపర్ల మీద తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడా పరిశీలన జరగడం లేదు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గుడ్లు నిల్వ ఉండి పాడవకుండా, ఒకేసారి డంప్ చేయకుండా కలర్ కోడింగ్ (ఎల్లో, గ్రీన్, బ్లూ మార్కింగ్స్) పెట్టి నిక్కచ్చిగా అమలు చేశాం.

గర్భిణులకు ఇచ్చే బాల సంజీవని కిట్ల సరఫరాలోనూ భారీ గోల్‌మాల్ జరిగింది. రాష్ట్రాన్ని నాలుగు యూనిట్లుగా విభజించి రూ. 172 కోట్ల టెండర్లను ఒకే సిండికేట్‌కు అప్పగించారు. గతంలో సాధారణ ప్రాంతాల్లో రూ. 271, ఏజెన్సీలో రూ. 350 ఉన్న కిట్ ధరను ఏకంగా రూ. 446కు పెంచి దాదాపు రూ. 30 నుంచి 40 కోట్లు దోచేశారు.

మారుతి ఆగ్రోస్, విఘ్నేశ్వర ఎంటర్‌ప్రైజెస్, విక్టరీ బజార్, బాలాజీ గ్రౌండ్‌నట్ అనే నాలుగు సంస్థలకే గత మూడేళ్లుగా ఈ కాంట్రాక్టులు దక్కుతున్నాయి. చివరికి కేజీబీవీ స్కూళ్లకు అవసరమైన 38 రకాల నిత్యావసర సరుకుల కాంట్రాక్టులు కూడా వీళ్లకే కట్టబెట్టారు.

ఆరు నెలల నుంచి మూడేళ్ల చిన్నారులకు ఇచ్చే బాలామృతం న్యూట్రిషన్ పౌడర్ సరఫరాలో దాదాపు రూ. 1200 కోట్ల మెగా స్కామ్‌కు రంగం సిద్ధం చేశారు. గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ ‘తెలంగాణ ఫుడ్స్’ దీనిని అత్యుత్తమ నాణ్యతతో సరఫరా చేస్తోంది. పసిపిల్లలు తీసుకునే ఇలాంటి న్యూట్రిషన్ హెల్త్ మిక్స్‌ల తయారీ కోసం పెద్ద పెద్ద కంపెనీలే ఏళ్ల తరబడి పరిశోధనలు (R&D) చేస్తాయి.

అలాంటి సున్నితమైన ఆహారాన్ని తయారుచేసే అనుభవం లేకపోయినా.. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం చిక్కీలు, బెల్లం వ్యాపారం చేసే తమ అనుకూల కాంట్రాక్టర్లకు టెండర్ దక్కేలా అర్హత నిబంధనలను మార్చేశారు. ఫ్యాక్టరీ లేకపోయినా ఆరు నెలల్లో యూనిట్ పెడతామంటే చాలంటూ నిబంధనలు సడలించడం దుర్మార్గం.

రాష్ట్రంలో 13.80 లక్షల మంది పసిపిల్లలతో కలుపుకుని.. 23.10 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు దాదాపు 5.77 కోట్ల గుడ్లు, ఏడాదికి 69.30 కోట్ల గుడ్లను పంపిణీ చేస్తున్నారు. ఇంతమంది పేద తల్లులు, పసిబిడ్డల పోషకాహారంతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదు.

నిబంధనలకు విరుద్ధంగా చిన్న సైజు గుడ్లు సరఫరా చేసి ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్న కాంట్రాక్టర్లను వెంటనే తొలగించి, వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు

## తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే

- కోదాడ సభలో ప్రకటనకు మార్మోగిన హర్షధ్వానాలు
- మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించడాన్ని మించిన ఆనందం లేదు
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగం వచ్చే వరకు అండగా ఉంటాం: మంత్రి ఉత్తమ్
- కోదాడలో త్వరలో ‘టాస్క్’ కేంద్రం: మంత్రి శ్రీధర్‌బాబు
- 350 కంపెనీల ద్వారా 5,725 మంది అభ్యర్థుల ఎంపిక



కోదాడ/హైదరాబాద్: తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోదాడలో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేయగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.

గత లోక్‌సభ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు లభించిన భారీ ఆధిక్యమే ఈ ప్రాంతంలో పార్టీకి ఉన్న ప్రజాబలానికి నిదర్శనమని ఉత్తమ్ పేర్కొన్నారు. లక్షకు పైగా మెజారిటీ సాధించడంలో ఈ రెండు నియోజకవర్గాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

అనంతరం మెగా జాబ్‌మేళా ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందుబాటులోకి తీసుకురావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు.

“పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం.. రహదారులు వేస్తాం.. ఎత్తిపోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినప్పుడు కలిగే ఆనందం వీటన్నింటికంటే గొప్పది” అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

మెగా జాబ్‌మేళాకు దాదాపు 365 కంపెనీలను ఆహ్వానించగా, సుమారు 350 కంపెనీలు స్పందించి కోదాడకు వచ్చాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లను తయారు చేసే తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ వంటి బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, వాటికి పెద్ద సంఖ్యలో ఇంజినీర్లు అవసరమవుతున్నారని చెప్పారు.

అయితే కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల వంటి ప్రాంతాలకు చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

“మన యువత కంపెనీల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉంటే, కంపెనీలనే యువత వద్దకు తీసుకురావాలి. యువత, పరిశ్రమల మధ్య నేరుగా అనుసంధానం కల్పించాలనే ఆలోచనతోనే ఈ మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశాం” అని ఉత్తమ్ తెలిపారు.

తాను, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి దశాబ్దాలుగా ఏర్పరచుకున్న పరిచయాలను ఉపయోగించి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడామని చెప్పారు. పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్‌తోపాటు ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా కంపెనీలను కోదాడకు తీసుకురావడంలో సహకరించాయని వివరించారు.

హైదరాబాద్‌కు దూరంగా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కోదాడకు వందలాది కంపెనీలను రప్పించడం సాధారణ విషయం కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతోపాటు ఖమ్మం ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఈ అవకాశంపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించామని చెప్పారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూఆర్ కోడ్‌లను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.జాబ్‌మేళా విజయవంతానికి కృషి చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

### కోదాడలో త్వరలో ‘టాస్క్’ కేంద్రం: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్-‘టాస్క్’ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు.

మెగా జాబ్‌మేళాలో మాట్లాడిన శ్రీధర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

జాబ్‌మేళాలో పాల్గొన్న 350కి పైగా కంపెనీలు దాదాపు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమని శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి వారం రోజులుగా నిరంతరం శ్రమించిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్ల సేవలను ప్రశంసించారు.

ప్రభుత్వం ఒక్కటే ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రైవేటు రంగం కూడా ముందుకొచ్చి ఉపాధి అవకాశాల కల్పనలో కీలక పాత్ర పోషించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించాలన్నారు.

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడలో వీలైనంత త్వరగా ‘టాస్క్’ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రం స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించే ప్రధాన వేదికగా మారడంతోపాటు వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు.

## 22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

మొదటి పేజీ తరువాయి..

ప్రపంచంలోనే నెంబర్ 1 ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు సమస్యల పరిష్కారానికి గాను ఆధార్ వలే భూధార్ కార్డులు ఇస్తామని, ఈ క్యూర్ ప్రాంతంలో కూడా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.

ప్రతిపక్షాల ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వలేమని తమకు ప్రజాసేవే ముఖ్యమని అన్నారు.

ఇటీవల శాసనసభలో భూ సమస్యలపై సుదీర్ఘంగా చెప్పామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, 12 అంశాల మేరకు ఈ సరూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న 64 కాలనీల్లోని 44 కాలనీల సమస్యను పరిష్కరించామని తెలిపారు.

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలకు 118 జీఓ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నామన్నారు

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీవారు ప్రాతినిధ్యం వహిస్తున్నా తాము బేషజాలకు పోకుండా ఇక్కడి 44 కాలనీల సమస్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం నుంచి నిషేధిత ఉత్తర్వులున్నా ఇప్పుడు వాటిని నెలరోజులలోగా పరిష్కరించి ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని, ఎవరి ఇళ్లుకూల్చదని స్పష్టం చేశారు.

జీవో 118 సహకారంతో మేడ్చల్ , రంగారెడ్డి జిల్లాలోని మరికొంత మందికి కూడా నెలలోగా సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ ప్రాంత కాలనీలు చాలా కాలం నుంచి 22ఎలో ఉన్నాయని వివరిస్తూ 22ఎ కు సంబంధించి త్వరలో ఈ ప్రభుత్వం తీపి కబురు చెప్పనుందని తెలిపారు. 22ఎ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అమలులో ఉందని, దీనిని పరిశీలించుకోవచ్చునన్నారు. అయితే కొంతమంది దీనిని అసరాగా చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

మరో వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సమస్య, దరఖాస్తు చేసుకోని వారి సమస్యను పరిష్కరించేందుకు ఈ వేదికగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ఈ మేరకు శుభవార్త చెబుతారని ప్రకటించారు.

సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవో 76 ను అమలు చేయబోతున్నామని దీనికోసం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో పూర్తిస్థాయిలో భూసమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు.

కార్యక్రమంలో ఎల్. బి. నగర్, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు డి .సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్. బి. నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్ జెడ్ ధర్మం గురించి చర్చించడం పట్ల మోహన్ భగవత్ హర్షం

ఉజ్జయిన్: జెనరేషన్ జెడ్ యువత ధర్మం గురించి చురుకుగా చర్చిస్తుండటం పట్ల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ డా. అధిపతి మోహన్ భగవత్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి అంశాలు కేవలం “వృద్ధుల వ్యవహారం” అనే అభిప్రాయం నుండి ఇది ఒక స్వాగతించదగిన మార్పు అని తెలిపారు.

ఉజ్జయిన్‌లోని గీతా భవన్‌లో జరిగిన యువ ధర్మ సంసద్‌లో సుమారు 1,700 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ధర్మం మన డిఎన్ఏలో అంతర్లీనంగా ఉందని, అది మన ప్రవర్తనలో ప్రతిబింబిస్తూ, మన దైనందిన చర్యలకు మార్గనిర్దేశం చేస్తుందని భగవత్ చెప్పారు.

ధర్మం అనేది వృద్ధాప్యానికి లేదా పదవీ విరమణ తర్వాత భగవద్గీత, రామాయణం వంటి గ్రంథాలను చదవడానికి మాత్రమే పరిమితం కాదని ఆయన నొక్కి చెప్పారు. “ధర్మం ఉంది, అది సృష్టి ఆరంభం నుండి అంతం వరకు ఉంటుంది,” అని ఆయన పేర్కొన్నారు.

‘ధర్మం’, ‘మతం’ ఒకటే కాదని పేర్కొన్న మోహన్ భగవత్, భారతీయ భావన అయిన ‘ధర్మానికి’ ఆంగ్ల భాషలో ఖచ్చితమైన సమానార్థక పదం లేదని, అందుకే పాశ్చాత్యులకు దీనిని వివరించడానికి చారిత్రక నేపథ్యం దృష్ట్యా ‘మతం’ అనే పదాన్ని ఉపయోగిస్తూ వచ్చారని తెలిపారు.

భారతదేశం ఎప్పుడూ వివిధ విశ్వాసాల మధ్య వివక్ష చూపలేదని, లౌకికవాదం పట్ల దేశానికి ఉన్న అవగాహన ‘పంత్-నిరపేక్షత’ (వివిధ మత సంప్రదాయాల పట్ల తటస్థ వైఖరి)పై ఆధారపడి ఉందని ఆయన చెప్పారు. ధర్మం అన్ని మతాలకు అతీతంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ‘ధర్మం’, మతం మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, ఆ రెండింటినీ పర్యాయపదాలుగా పరిగణించకూడదని ఆర్ఎస్ఎస్ అధినేత స్పష్టం చేశారు. మతం కంటే ధర్మం ఉన్నతమైనదని చెబుతూ, మతం బంధిస్తుందని, కానీ ధర్మం విముక్తిని ప్రసాదించి ‘మోక్షం’ వైపు నడిపిస్తుందని ఆయన చెప్పారు. ధర్మాన్ని నిర్బంధించే నమ్మకాల సముదాయంగా కాకుండా, ఒక ఆచరణగా అభివర్ణిస్తూ, “మతం బంధిస్తుంది, ధర్మం విముక్తినిచ్చి మోక్షానికి దారి తీస్తుంది” అని ఆయన తెలిపారు.

అధర్మం (దుష్ప్రవర్తన) వల్ల అడవులు నరికివేస్తున్నారని, ఇప్పుడు అది మానవ మనుగడకే ముప్పుగా పరిణమించిందని గమనిస్తూ, ఆయన దానిని పర్యావరణ నష్టంతో కూడా ముడిపెట్టారు.


మానవ పరిమితులను నొక్కిచెబుతూ, సూర్యోదయం, సూర్యాస్తమయం వంటి కొన్ని సహజ ప్రక్రియలు వ్యక్తిగత సంకల్పం లేదా అహంకారంతో సంబంధం లేకుండా స్థిరంగా ఉంటాయని భగవత్ జోడించారు.

ధర్మం అనేది ప్రవర్తనలో, సహజ స్వభావంలో నిరంతరం ఉండే ఒక మార్గదర్శక సూత్రమని, అది ఐచ్ఛికమైన లేదా వయస్సుతో ముడిపడిన అన్వేషణ కాదని భగవత్ నొక్కిచెప్పారు.

పాలకులకు, మత పెద్దలకు మధ్య జరిగిన సంఘర్షణల నుండి పాశ్చాత్య లౌకికవాద భావన ఉద్భవించిందని, అందువల్ల అది భారత సందర్భానికి అదే విధంగా సరిపోదని డా. భగవత్ స్పష్టం చేశారు. యువత తమ సొంత సంప్రదాయాలకు కట్టుబడి ఉంటూనే, ఇతర ఆరాధనా పద్ధతులను గౌరవించాలని ఆయన కోరారు.

భారతదేశ సంప్రదాయం ప్రజలను విభజించడానికి కాకుండా ఏకం చేయడానికి ప్రయత్నిస్తుందని, చారిత్రాత్మకంగా తమతో విభేదించిన వారికి లేదా తమకు ఇబ్బందులు కలిగించిన వారికి కూడా సహాయం చేయడానికి ప్రయత్నించిందని ఆయన తెలిపారు. ‘ధర్మం’ నుండి వేరుపడినప్పుడు మతం వర్గపోరాటంగా మారగలదని పేర్కొంటూ ధర్మం సత్యం, కరుణ, పవిత్రత, ఆత్మనిగ్రహంపై ఆధారపడి ఉంటుందని ఆయన వివరించారు.

‘ధర్మం’ అనేది విశ్వాన్ని నిలబెట్టే, అందరి పురోగతిని ప్రోత్సహించే, విధులను నిర్దేశించే ఒక సూత్రమని ఆయన చెబుతూ మానవులకు ప్రకృతిని రక్షించే బాధ్యత ఉందని, అడవుల విధ్వంసం, పర్యావరణ క్షీణత ‘అధర్మం’ (అధర్మం) అవుతాయని చెబుతూ, ఆయన ‘ధర్మాన్ని’ పర్యావరణ బాధ్యతతో కూడా ముడిపెట్టారు.



న్యూయార్క్, టొరంటో, లండన్‌లలో తాను ఇటీవల చేసిన పర్యటనలను ప్రస్తావిస్తూ, అక్కడి ప్రజలు, భారతీయ పారిశ్రామికవేత్తలు వ్యాపారం, సంపద సృష్టిపై తన ధార్మిక దృక్పథాన్ని కోరారని ఆయన తెలిపారు. తమ వ్యాపారాలు కేవలం డబ్బును, బాధను మాత్రమే సంపాదిస్తున్నాయని, సంతోషాన్ని ఇవ్వడం లేదని వారు ఆందోళన చెందారని చెప్పారు.

కుటుంబ జీవితాన్ని పణంగా పెట్టి మితిమీరిన సంపదను కూడగట్టడాన్ని ప్రశ్నిస్తూ, అటువంటి అసమతుల్యత అనారోగ్యకరమని ఆయన హెచ్చరించారు. వ్యాపారానికి సంబంధించిన ధార్మిక విధానాన్ని వివరిస్తూ, సమాజానికి తిరిగి ఇవ్వడమే అందులో ఇమిడి ఉంటుందని భగవత్ పేర్కొన్నారు.

వ్యాపార వర్గాలు ధర్మశాలలను, ధార్మిక ఆసుపత్రులను నిర్మించి, అక్కడ ప్రజలకు ఎలాంటి రుసుము తీసుకోకుండా సేవలు అందించే సంప్రదాయాన్ని ఆయన ఉదహరించారు.

వాటిని నేటి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలతో పోల్చారు. సంపద సంపాదించడానికి ఎలాంటి ఆంక్ష లేదని, అయితే ప్రజలు తమకు అవసరమైనంత మాత్రమే ఉంచుకుని, మిగిలినదాన్ని ఇతరులతో పంచుకోవాలని భగవత్ తెలిపారు. “మీ జీవితం ముందుకు సాగే కొద్దీ ఇతరుల జీవితాలు కూడా ముందుకు సాగాలి,” అని ఆయన యువ ప్రతినిధులతో పేర్కొన్నారు.

ఒకరి జీవనోపాధి ఇతరులకు బాధ కలిగించకూడదని ఆయన నొక్కి చెప్పారు. ఒక బౌద్ధ బోధనను ఉటంకిస్తూ, ‘ధర్మం’ అంటే ఇతరులకు బాధ కలిగించకుండా ఉండటం, సమర్థవంతంగా జీవనోపాధిని సంపాదించడం, ఇతరులను వంచించడం లేదా హాని కలిగించడం ద్వారా తన సంపాదన రాకుండా చూసుకోవడం అని ఆయన చెప్పారు.

యువత విజయవంతం కావాలని, సార్థకమైన ఆశయాలు కలిగి ఉండాలని, సంతోషం, శాంతితో కూడిన ప్రపంచాన్ని నిర్మించడంలో తోడ్పడాలని ఆయన కోరారు.

Published by Bodepudi Vignesh, Managing Director on behalf of Mahanadu Media Pvt. Ltd. Editor: Marthi Subrahmanyam Phone: 9705311144, 8538888999